17వ వసంతంలోకి
సూర్య
www.suryaa.com
గ్రేటర్ హైదరాబాద్
బుధవారం 12 జూన్ 2024 పేజీలు 8

## మ్యాన్ హెూళ్లు తెరిస్తే

# కఠిన చర్యలు..!

- నిబంధనల ఉల్లంఘనలకు క్రిమినల్ కేసులు నమోదు
- జలమండలి పరిధిలోని మ్యాన్ హెూళ్లకు సేఫ్టీ గ్రిల్స్
- అందుబాటులో ఎయిర్ టెక్ మిషన్లు, ఇతర వాహనాలు
- జీహెచ్ఎంసీ, పోలీసు శాఖల అధికారుల సమన్వయంతో పనులు



హైదరాబాద్ మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి): నగరంలోని రహదారులు, ఇతర ప్రాంతాల్లో ఉన్న మ్యాన్ హోళ్లు తెరిస్తే కఠిన చర్యలుంటాయని జలమండలి అధికారులు హెచ్చరించారు. వర్షాకాలం నేపథ్యంలో.. ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు ఈ సూచనలు చేశారు. వర్షాకాల ప్రణాళికలో భాగంగా.. జలమండలి ఇప్పటికే అన్ని రకాల ముందు జాగ్రత్త చర్యలు తీసుకుంది. లోతైన మ్యాన్ హోళ్ల తో పాటు 25 వేలకు పైగా మ్యాన్ హోళ్లపై ఇప్పటికే సేఫ్టీ గ్రిల్స్ బిగించారు. ప్రధాన రహదారుల్లో ఉన్న వాటిని కవర్స్ తో సీల్ చేసి, రెడ్ పెయింట్ ఏర్పాటు చేశారు. ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీమ్ (ఈఆర్టీ), సేఫ్టీ ప్రోటోకాల్ టీమ్ (ఎస్పీటీ) వాహనాలను రంగంలోకి దింపారు. క్షేత్ర స్థాయిలో పనిచేసే సిబ్బందికి రక్షణ పరికరాలు అందించారు. ఈ బృందాలకు కేటాయించిన వాహనాల్లో జనరేటర్ తో కూడిన డీ వాటర్ మోటార్ ఉంటుంది. దీని సాయంతో వర్షపు నీటిని తొలగిస్తారు. వీరంతా ఆయా ప్రాంతాల్లో అప్రమత్తంగా ఉండి పనిచేస్తారు. అధికంగా నీరు నిలిచే ప్రాంతాలపై ఈ బృందాలు ప్రధానంగా దృష్టి సారిస్తాయి. వీటితో పాటు ఎయిర్ టెక్ మిషన్లు సైతం అందుబాటులో ఉన్నాయి. మ్యాన్ హోళ్ల నుంచి తీసిన వ్యర్థాలు (సిల్ట్) ని ఎప్పటికప్పుడు తొలగిస్తారు.



**సెక్షన్‌కు ఒక బృందం ఏర్పాటు:** మ్యాన్ హోళ్లను ఎప్పటికప్పుడు పర్యవేక్షించడానికి ప్రతి సెక్షన్ నుంచి సీవర్ ఇన్ స్పెక్టర్ నేతృత్వంలో ఒక సీవరేజీ బృందం ఏర్పాటు చేశారు. వీరు ఉదయాన్నే క్షేత్ర స్థాయిలో వారి పరిధిలోని ప్రాంతాలకు వెళ్లి పరిస్థితి పర్యవేక్షిస్తారు. చోకేజీ, వాటర్ లాగింగ్ పాయింట్లను జీహెచ్ఎంసీ అధికారుల సమన్వయంతో ఎప్పటి కప్పుడు క్లియర్ చేస్తారు. ఎక్కడైనా మ్యాన్ హోల్ మూత ధ్వంసమైనా, తెరిచి ఉంచినట్లు గమనించినా లేదా ఇతర సమస్యలు, ఫిర్యాదులుంటే జలమండలి కస్టమర్ కేర్ నంబరు 155313 కి ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలి. దగ్గర్లోని జలమండలి కార్యాలయాల్లో నేరుగా సంప్రదించవచ్చు.

మిగతా 2లో

## ‘కొమ్మలు నరికారు...తొలగించడం మరిచారు’

- శాఖల మధ్య సమన్వయ లోపం...పారిశుద్ధ్యానికి శాపం
- విద్యుత్, బల్దియా అధికారులు శ్రద్ధ వహించాలని కోరుతున్న జనం

వెంగళరావునగర్, మేజర్‌న్యూస్: శాఖల మధ్య సమన్వయలోపం ప్రజల పాలిట శాపంగా మారింది. సంబంధిత అధికారుల్లో చిత్తశుద్ధి కరువవడంతో ఈ ప్రాంతంలో పారిశుధ్యం పడకేసింది. వివరాలలోకి వెళితే...వెంగళరావునగర్ డివిజన్ పరిధిలోని మధురానగర్ కాలనీలో గాలి వానకు పలు చెట్ల కొమ్మలు విరిగిపడి కరెంటు తీగల మీద పడి తీగలు తెగడం,



విద్యుత్ సరఫరాలో తరచూ అంతరాయం ఏర్పడడం జరుగు తోంది. దీంతో కాలనీ సంక్షేమ సమితి వారు కాలనీలో ఏపుగా పెరిగిన చెట్ల కొమ్మలను తొలగింపజేయాలని సంబం, దిత విద్యుత్ శాఖ అధికారులను పదేపదే కోరడంతో చివరికి అధికారుల్లో కదలిక వచ్చి ఇటీవల పలు చెట్ల కొమ్మలను తొలగింప జేశారు.

మిగతా 2లో

### అభివృద్ధి పనుల్లో

## నాణ్యత ప్రమాణాలు పాటించాలి

**వనస్థలిపురంలో అభివృద్ధి పనుల పరిశీలనలో ఎమ్మెల్యే దేవిరెడ్డి**



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃవనస్థలిపురం డివిజన్ పరిధిలోని క్రిష్టియన్ కాలనీలో జరుగుతున్న వర్షపు నీటి పైప్ లైన్ పనులను, కొత్తగా నిర్మిస్తున్నరోడ్డు పనులను ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని సిబ్బందికి సూచించారు. గతంలో చిన్నపాటి వర్షానికి పై కాలనీలు అయిన సాయిరాంనగర్, శ్రీనివాస కాలనీల నుంచి వర్షపు నీరు ఈ కాలనీ మధ్యలో చేరి కాలనీలోకి రావడానికి తీవ్ర ఇబ్బందులు ఎదురయ్యేవని గుర్తు చేశారు. ప్రస్తుతం నూతనంగా వర్షపు నీరు పోవడానికి పైప్ లైన్స్ వేయడం జరిగిందని తెలిపారు. నూతనంగా మంజూరైన రోడ్డు విషయంలో అధికారులు సరైన ఎత్తు పల్లాలు చూసుకొని రోడ్డు వేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జిట్టా రాజశేఖర్‌రెడ్డి, అధికారులు ప్రజ్ఞ, రఫి తదితరులు పాల్గొన్నారు.

### బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ అభివృద్ధికి

## నిధులు మంజూరు చేయండి

**జోనల్ కమిషనర్ పంకజకు కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి వినతి**




వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃనగర శివారు ప్రాంతమైన బిఎన్‌రెడ్డినగర్ డివిజన్‌లో రోజు రోజుకు పెరుగుతున్న కాలనీలలో ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రత్యేక నిధులు కెటాయించి అభివృద్ధికి సహకరించాలని కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి కోరారు. ఈ మేరకు జిహెచ్ఎంసి ఈస్ట్ జోన్ కమీషనర్ పంకజను మంగళవారం కలిసిన కార్పొరేటర్ వినతి పత్రం అందజేశారు. డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో రోడ్లు, వీధి దీపాల సమస్యలను తీవ్రంగా ఉన్నాయని, కాలనీలకు సంక్షేమ సంఘం భవనాలు లేవని, స్థలాలు ఉన్నా కూడా పార్కుల అభివృద్ధి లేదని సందర్భంగా కార్పొరేటర్ కమీషనర్‌కు వివరించారు. డివిజన్ అభివృద్ధి కోసం ప్రత్యేక నిదులు మంజూరు చేయించాలని కార్పొరేటర్ కోరారు.

# నిస్సి ఇవాళ ఓ సెలబ్రెటీ



హైదరాబాద్, మేజర్ న్యూస్ : అవును నిజంగానే తనను సెబ్రెటీగా మాట్లాడుకుంటున్నారు చుట్టుపక్కల వాళ్లందరూ, తానే కాదు నిస్సీ తల్లిదండ్రులు కూడా సెలబ్రెటీలే. మీరు చదివింది నిజమే..ఆడపిల్ల వుడితే అరిష్టం అన్న రోజుల నుంచి ఆడపిల్లను ఒక మైనస్ గా చూసిన సమాజాన్ని సైతం చూశాం మనం. కాలం మారింది, ఆడ మగ అనే తేడా లేకుండా ఉన్నంత లో తమ పిల్లల్ని గొప్పగా చదివాలనే సంకల్పం మొదలైంది దిగువ మధ్య తరగతి కుటుంబాల్లో సైతం.అలాంటి కుటుంబంలో వుట్టిన అమ్మాయే నిస్సి..ఆడపిల్లను పక్కారికి ఒంటరిగా చదువు కోసం పంపడానికి భయపడే ఈ రోజుల్లో.. విదేశాల్లో కొలువుకి ఎంపిక అయ్యేలా ప్రోత్సహించచిన తల్లిదండ్రులు, అందుకు పూర్తిస్థాయి నైపుణ్యాన్ని అందించిన బొల్లినేని మెడిస్కిల్స్ యాజమాన్యం. వచ్చిన ప్రతి అవకాశాన్ని సద్వినియోగ పరుచుకుంటూ తెనాలి నుండి లండన్ వరకూ ప్రయాణం సాగించేందుకు వారధిగా నిలిచిన బొల్లినేని మెడిస్కిల్స్ ని ప్రతి ఒక్కరూ కచ్చితంగా అభినందించి తీరాల్సిందే. నిస్సి జీవితాన వెలుగు రేఖ చదివింది డిగ్రీ.... కొలువు లండన్ లో వార్షిక వేతనం అక్షరాల రూ 37 లక్షలు బొల్లినేని మెడిస్కిల్స్ విద్యార్థిని ప్రతిభ యూకేలో ఉద్యోగానికి ఎంపిక వాళ్లబ్బాయి సాఫ్ట్ వేర్ అంట, అమెరికాలో ఉద్యోగం చేస్తున్నాడంటా.. అనే మాటను మనం అప్పుడప్పుడు వింటూ ఉంటాం. జీతం చాలా ఉంటుందిగా అని అవతి వ్యక్తి నుండి మళ్లీ ప్రశ్న. ఇలాంటి మాటలు చుట్టు పక్కల ఇళ్లలో అడపాదడపా ఎదురయ్యే ఉంటాయి. అయితే దేశంలో కొన్ని వృాఎత్తులు చేపట్టేవారు మాత్రమే అత్యధిక వేతనాలు తీసుకుంటున్నారు. వారి వారి విద్యార్హత, నాలెడ్జ్, చదివిన కాలేజ్, అభ్యర్థి నడవడిక, బృాఎందంలో పనిచేసే వైఖరి వంటి వాటి ఆధారంగా జీతాలను నిర్ణయిస్తున్నారు. కొంత మంది ఎంపిక చేసిన వారికి మాత్రమూ చాలా ఎక్కువ జీతాలు చెల్లించే కార్పొరేట్, పీఎస్ యూ సంస్థలు ఉన్నాయి. అలా కాకుండా సాంకేతిక వృాఎత్తి విద్యా కోర్సులు పూర్తిచేసే వారికి సైతం మంచి ఉపాధి ఉద్యోగ అవకాశాలు దొరుకుతున్నాయి. విదేశీ సంస్థలు స్వాగతం పలుకుతున్నాయి. తాజాగా బొల్లినేని మెడిస్కిల్స్ లో బిఎస్సీ కార్డియాలజీ పూర్తిచేసిన నన్నం నిస్సీ లియాన్ అనే విద్యార్థిని రూ 37 లక్షల వార్షిక వేతనంతో బ్రిటన్ లో ఓ సంస్థలో ఉద్యోగానికి ఎంపికైంది. జాతీయ స్థాయిలో జరిగిన పరీక్షలో తెలుగు రాష్ట్రాల నుంచి ఇద్దరు ఎంపిక కాగా.. అందులో బొల్లినేని మెడిస్కిల్స్ విద్యార్థిని నిస్సీ లియాన్ ఒకరు కావడం విశేషం. మంచి కొలువు సాధించి.. గుంటూరు జిల్లా తెనాలి పట్టణానికి చెందిన నిస్సీ లియోన్ బొల్లినేని మెడిస్కిల్స్ పారా మెడికల్ డిగ్రీ కళాశాలో బీఎస్సీ కార్డియాలజీ పూర్తి చేసింది. ఇటీవల యూకేలోని నేషనల్ హెల్త్ సర్వీసుకు చెందిన అత్యతున్నత ఆస్పత్రిలో ఉద్యోగానికి ఎంపికైనది. ప్రపంచ వ్యాప్తంగా వైద్య అనుబంధ రంగాల్లో నిష్ణాతులకు, నైపుణ్యం కలిగిన వారిని సదురు సంస్థ ఎంపిక చేస్తుంది. అందులో భాంగా ఇండియా నుండి ఇద్దరు ఎంపిక కాగా అందులో బొల్లినేని మెడిస్కిల్స్ కు చెందిన నిస్సీ లియోన్ కూడా ఎంపికైంది. అయితే ఇది అంత ఆషామాషీగా జరగలేదు. దీని వెనుక కఠోర శ్రమ ఉంది. ప్రపంచ వ్యాప్తంగా పేరుమోసిన స్వచ్ఛంద సంస్థల ద్వారా ఎంపిక ప్రక్రియ జరుగుతుంది. అలా హైదరాబాద్ కు చెంది స్వచ్ఛంద సంస్థ ద్వారా సమాచారం వచ్చింది. నైపుణ్యం కలిగిన బిఎస్సీ కార్డియాలజీ ఎకో గ్రాఫర్ కావాలని సదరు సంస్థ తెలియజేసింది. దీంతో ప్రకార సంస్థ స్థానికి బొల్లినేని మెడిస్కిల్స్ ను సంప్రదించింది. గత ఏడాది జరిగిన బ్రిటిష్ సొసైటీ అఫ్ ఎకోకార్డియోగ్రాఫీ వారు నిర్వహించిన ట్రాన్స్ థొరాసిక్ ఏకోకార్డియోగ్రాఫీ పరీక్షతో పాటు ఇంటర్వ్యూను సైతం ద్విగిజయంగా పూర్తి చేశారు. రెండింటిలోనూ ఉత్తీర్ణత సాధించి కొలువకు ఎంపికయ్యారు. ఆమె వార్షిక వేతనం 35,392 పౌండ్స్ కాగా ఇండియా కరెన్సీలో అక్షరాల రూ. 37 లక్షలన్నమాట. ఒక డిగ్రీ విద్యార్థిని ఈ స్థాయిలో ప్యాకేజీకి ఎంపిక కావాడం చిన్న విషయం కాదు. సాధారణ కుటుంబం డాక్టర్ కావాలన్ని పట్టదల ఉన్నా...మధ్య తరగతి కుటుంబం కావడంతో బిఎస్సీ పారా మెడికల్ డిగ్రీ కార్డియాలజీ విభాగంలో చేరారు. కిమ్స్ గ్రూప్ చైర్మన్, ఎండీ డా. భాస్కర్ రావు, బొల్లినేని మెడిస్కిల్స్ ఎగ్జిక్యూటివ్ నాగేశ్వరరావు, అక్కడమిక్ డైరెక్టర్ పద్మజ, అధ్యాపకుల ప్రోత్సాహంతో ఈ ఘనత సాధించినట్టు నిస్సీ తెలిపారు.

## వైద్య మంత్రి దామోదర రాజనర్సింహకు

# వినతి పత్రం అందజేసిన వైద్య జేఏసీ నేతలు



హిమాయత్ నగర్ ,మేజర్ న్యూస్ : వైద్య ఆరోగ్యశాఖ లో త్వరలో చేపట్టనున్న బదిలీల్లో వైద్య సంఘాల నేతల ప్రమేయం, ఒత్తిడి లేకుండా పారదర్శకంగా చేపట్టాలని డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ కాలేజ్ మరియు హాస్పిటల్ టీచింగ్ డాక్టర్స్ జేఏసీ నాయకులు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహను కోరారు ఈ మేరకు మంగళవారం జేఏసీ చైర్మన్ డాక్టర్ వి. శేఖర్ ఆధ్వర్యంలో వైద్యులు మంత్రిని మినిస్టర్ బంగ్లాలో కలిసి వినతిపత్రం అందజేశారు. త్వరలో నిర్వహించనున్న వైద్యుల సాధారణ బదిలీల ప్రక్రియను పారదర్శకంగా జరిగేలా చూడాలని కోరినట్లు చైర్మన్ డా. శేఖర్ ,డాక్టర్ చంద్రశేఖర్, డాక్టర్ బాబురావు, డాక్టర్ జగపతి లు తెలిపారు. బదిలీలకు సంబంధించిన పటిష్ట గైడ్లైన్స్ రూపొందించి చేపట్టాలన్నారు. గత ఐదేళ్లుగా ఉస్మానియా, గాంధీలో పాతుకపోయిన వైద్యులకు స్థాన చలనం కల్పించాలని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఏండ్ల తరబడి పని చేస్తున్న వైద్యులకు బదిలీల్లో మొదటి అవకాశం కల్పించి న్యాయం చేయాలన్నారు. సంఘాల నేతల ముసుగులో గత పది ఏళ్లుగా ఒకే చోట పని చేస్తూ .. వైద్య అధికారులను తప్పుదోవ పట్టిస్తున్న నేతలను బదిలీ చేయాలన్నారు. గత ప్రభుత్వంలా కాకుండా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బదిలీల్లో పటిష్ట చర్యలు చేపట్టాలని కోరారు. దీంతో సానుకూలంగా స్పందించిన మంత్రి ఈ విషయాలపై సమగ్రంగా విచారించి వైద్యులకు న్యాయం చేస్తానన్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అజాం, డాక్టర్ కవిత, డాక్టర్ అరుణ ,డాక్టర్ శకుంతల, డాక్టర్ సాంబశివారెడ్డి, డాక్టర్ సూర్యనారాయణ, డాక్టర్ బెంజిమన్, డాక్టర్ మూసా ఖాన్ ,డాక్టర్ కవిత, డాక్టర్ హేమలత తదితరులు పాల్గొన్నారు

కాప్రా,మేజర్ న్యూస్.. మీర్పేట్ హెచ్ బీ కాలనీ డివిజన్ చైతన్య నగర్ కాలనీలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను కార్పొరేటర్ జేరిపోతుల ప్రభుదాస్ మాజీ కార్పొరేటర్ గుండారవు శ్రీనివాస్ రెడ్డిలతో కలిసి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పరిశీలించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పాఠశాలకు సంబంధించి చాలా రోజులుగా మౌలిక వసతులు లేకుండా విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని, ప్రత్యేక చొరవ తీసుకొని పాఠశాలను సందర్శించడం జరిగిందని విద్యార్థులకు కావలసిన మౌలిక వస్తువుల దృాఎష్ట్యా మరుగుదొడ్లు, త్రాగునీరు ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ గొల్లూరి అంజయ్య, బీఆర్ఎస్ నాయకులు గుమ్మడి జంపాల రెడ్డి, సాయికుమార్, నవీన్ గౌడ్, వూస రమేష్, శేఖర్ గౌడ్, నరసింహ, నిసార్ అహ్మద్ గోరి మరియు స్థానిక నాయకులు, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# మ్యాన్ హోళ్లు తెరిస్తే కఠిన చర్యలు..!

**మొదటి పేజి తరువాయి : చట్టం ఏం చెబుతోంది ..** ఎవరైనా పౌరులు, అనధికార వ్యక్తులు అధికారుల అనుమతి లేకుండా మ్యాన్ హోళ్లపై ఉన్న మూత తెరచినా, తొలగించినా హెచ్ఎండబ్ల్యూ ఎస్ఎస్ బి యాక్ట్– 1989, సెక్షన్ 74 ప్రకారం నేరం. దీన్ని అతిక్రమించి, ఇలాంటి చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటారు. అలాంటి వారిపై క్రిమినల్ కేసు నమోదు చేస్తారు. నిందితులకు జరిమానా విధించడంతో పాటు కొన్ని సార్లు జైలు శిక్ష కూడా వేసే అవకాశముంది.

**కార్మికులకు శిక్షణ :**

పారిశుద్ధ్య కార్మికులు, సిబ్బంది విధులు నిర్వర్తించేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అత్యవసర సమయాల్లో ఎలా పనిచేయాలనే విషయంపై వారికి జలమండలి ఏటా భద్రతా వారోత్సవాలు, పక్షోత్సవాలు నిర్వహిస్తోంది. ఈ కార్యక్రమాల్లో వారికి ఎస్వోపీ మార్గదర్శకాల ప్రకారం.. భద్రతా పరికరాల పనితీరు, ఉపయోగించే విధానం, పారిశుద్ధ్య పనుల్లో తీసుకోవాల్సిన అన్ని జాగ్రత్తలపై శిక్షణ ఇస్తోంది. అంతే కాకుండా పని ప్రదేశాల్లో ఏదైనా ప్రమాదం సంభవించినప్పుడు చేసే ప్రథమ చికిత్స పైనా అవగాహన కల్పిస్తుంది.

**మాధ్యమాల్లో విస్తృాత ప్రచారం:**

వర్షాకాలంలో సీవరేజి నిర్వహణలో సాధారణ పౌరులు ఎలా ప్రవర్తించాలి, ఎలా నడుచుకోవాలనే అంశాలపై జలమండలి విరివిగా ప్రచారం చేస్తుంది. స్థానిక కాలనీల సంఘాలు, ఎస్ హెచ్ గ్రూపుల సభ్యులతో ప్రజలకు అవగాహన కల్పిస్తోంది. అంతే కాకుండా చేయాల్సిన, చేయకూడని పనులపై దినపత్రికలు, టెలివిజన్, ట్విటర్, ఫేస్ బుక్ వంటి సామాజిక మాధ్యమాల్లో విస్తృాఎతంగా ప్రచారం చేయడానికి సమాయత్తం అవుతోంది.

## 'కొమ్మలు నరికారు...తొలగించడం మరిచారు'

**మొదటి పేజి తరువాయి :**అయితే ఈ విధంగా తొలగింపజేసిన చెట్ల కొమ్మలను వారం కావస్తున్నా ఇప్పటికీ వాటిని పడేసిన చోటు నుంచి తరలించలేదు. ఇదేమిటని సంబంధిత విద్యుత్ శాఖ ఏడీఈని అడిగితే తాము కాంట్రాక్టర్‌కు పురమాయించామని, వారు తొలగిస్తార ని రేపు, మాపు అంటూ రోజులు వెళ్లదీస్తున్నారు తప్ప చర్యలు తీసుకోవడం లేదని కాలనీ వాసులు ఆరోపిస్తున్నారు. మరోవైపు జీహెచ్ఎంసీ సిబ్బందీ వీటి గురించి తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. కారణమేమిటని సిబ్బందిని అడిగితే జీహెచ్ఎంసీకి సంబంధిత సంస్థ వారు వాహనాలు పంపడం లేదని అందుకే తాము తొలగించడం లేదని సమాధానమిస్తున్నారని కాలనీ సంక్షేమ సమితి వారు వాపోతున్నారు. ఇప్పటికే సీ బ్లాకు, ఎఫ్ బ్లాకుల్లో కుప్పలు, తెప్పలుగా రోడ్లపైన పేరుకుపోయిన చెట్ల కొమ్మలు ఎండిపోయి చెత్తకుప్పల్లా తయారయ్యాయి. దీంతో ఇక్కడ పారిశుధ్య సమస్య తలెత్తుతోందని, ఇప్పటికైనా సంబంధిత అధికారులు తగు శ్రద్ధ వహించి కాలనీలో పేరుకుపోయిన చె ట్ల కొమ్మలను తొలగింపజేయాలని కాలనీ వాసులు, సంక్షేమ సమితి వారు కోరుతున్నారు.

# విశాలకు మహా నంది పురస్కారం



ఎల్. విశాల సమాజ సేవకురాలు సిద్ధి వినాయక మారేజ్ బ్యూరో నిర్వాహకురాలు(రాంగోపాల్ పేట) శ్రీ మహా నంది అవార్డును అందుకున్నారు.వకుళా భరణం క్రి ష్ణ మోహన్ బీసీ కమీషన్ చైర్మన్ చేతుల మీదుగా ఈ అవార్డు అందుకున్నారు. **:ముషీరాబాద్/రవీంద్ర భారతి మేజర్ న్యూస్.**



రేవంత్ సైన్యం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు నర్సింహా వుట్టిన రోజు సందర్భంగా మంగళవారం జూబ్లీహిల్స్ లోని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి వారి ఆశీస్సులు తీసుకున్నారు...
**కొంపల్లి , మేజర్ న్యూస్**

# హృద్రోగ శాస్త్రాల అభివృద్ధి వేగవంతం కావాలి

## కేర్ ఆస్పత్రి ఆధ్వర్యంలో విజయవంతంగా 'కరోనరీ అనస్థోమోసిస్ వెట్ లాబ్'



సోమాజిగూడ/మేజర్ న్యూస్: హృద్రోగ శాస్త్రాల అభివృద్ధి వేగవంతం కావడంతో పాటు శస్త్ర చికిత్స నిపుణులు తమ నైపుణ్యాన్ని మరింత సానుకూలం చేసుకునేందుకు క్రమం తప్పని అభ్యాస సామర్థ్యం ఉండాలని వైద్య నిపుణులు అన్నారు. శస్త్ర చికిత్స నిపుణుల సామర్థ్యం పెంపు, నైపుణ్యాల మెరుగుదల లక్ష్యంగా మంగళవారం బంజారాహిల్స్ లోని కేర్ ఆస్పత్రి కార్డియోథొరాసిక్ సర్జరీ విభాగం ఆధ్వర్యంలో ప్రయోగాత్మకంగా చేపట్టిన 'కరోనరీ అనస్తోమోసిస్ వెట్ ల్యాబ్' నిర్వహణ విజయవంతం అయింది. కేర్ ఆస్పత్రి కార్డియోథొరాసిక్ సర్జరీ విభాగ క్లినికల్ డైరెక్టర్, సీనియర్ కన్సల్టెంట్ డా. గుత్తి రామ సుబ్రహ్మణ్యం, ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ జాకబ్ జేమ్స్ రాజ్ పర్యవేక్షణలో నిర్వహించిన ఈ వైద్య కార్యశాల.. ఔత్సాహిక హృద్రోగ నిపుణులు పలు అంశాలపై అవగాహన పెంచుకోవడంతో పాటు తమ నైపుణ్యాలకు మెరుగులు దిద్దుకొనే అమూల్యమైన అవకాశాన్ని కల్పించింది. ఈ కార్యశాలలో పాల్గొన్న వారు స్వయంగా చేతి శిక్షణ (హ్యాండ్ అండ్ ట్రైనింగ్) పొందే అవకాశం ఉండటంతో.. అత్యాధునిక పరికరాలను వినియోగించి క్లిష్టమైన కరోనరీ అనస్తోమోసిస్ విధానాలను అభ్యసించారు. అంతేగాక ముఖాముఖి చర్చల్లో పాల్గొని సైద్ధాంతిక పరిజ్ఞానం, ఆచరణాత్మక విధానాల మధ్య అంతరాన్ని గుర్తించడంలో సఫలం అయ్యారు. ఆచరణాత్మక అనుభవంతో తమలోని శస్త్ర చికిత్స నైపుణ్యాలకు తగిన పరిజ్ఞానాన్ని సమకూర్చుకున్నారు. డా. గుత్తి రామసుబ్రహ్మణ్యం మాట్లాడుతూ, శస్త్ర చికిత్స నిపుణులు తమ నైపుణ్యాన్ని మెరుగుపరచుకోవడంతో పాటు వారికి వాస్తవిక పరిస్థితిపై అవగాహన కల్పించడంలో సహాయక వాతావరణం అందించే లక్ష్యంతో ఈ కార్యశాలను నిర్వహించామన్నారు. సదస్సులో పాల్గొన్నవారి అంకితభావం, నిబద్ధత, ఉత్సాహం ముచ్చట గొలిపాయని అన్నారు. కార్డియాక్ సర్జరీలో ప్రయోగాత్మక శిక్షణ ప్రాముఖ్యతకు వెట్ ల్యాబ్ విజయవంతం కావడం నిదర్శనం అన్నారు. కేర్ ఆస్పత్రి సీఓఓ సయ్యద్ క్వ్రామ్ హుస్సేన్ మాట్లాడుతూ, హృద్రోగ శాస్త్రాలను అభివృద్ధి చేయడంలో కేర్ నిబద్ధతకు మారుపేరుగా నిలిచిందన్నారు. విద్య నైపుణ్యాలను పెంపొందించడంలో అంకితభావంతో ముందుకు వెళ్తున్నామని చెప్పారు. బలమైన విద్యా వాతావరణం ముఖ్యమని తాము భావిస్తున్నట్లు తెలిపారు. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంలో పెట్టుబడులు పెట్టడం ద్వారా నిరంతర అభ్యాసన, పరిశోధనను తాము ప్రోత్సహిస్తామన్నారు. కేర్ ద్వారా సైద్ధాంతిక జ్ఞానాన్ని మిళితం చేసే సమగ్ర విద్యా కార్యక్రమాలను అందిస్తున్నట్లు వెల్లడించారు. కార్డియాక్ కేర్ లో తాము అగ్రగామిగా ఉండటంతో పాటు ఈ రంగం భవిష్యత్తును మరింత మెరుగుపరిచేందుకు ఎల్లప్పుడూ శ్రమిస్తామన్నారు. వైద్య సదస్సులో దేశంలోని పలు ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో గుండె శస్త్ర చికిత్స నిపుణులు పాల్గొన్నారు. పలువురు వైద్యులు మాట్లాడుతూ, కార్యక్రమాల నిర్వహణ, బోధన నాణ్యత, ఆచరణాత్మక అనుభవం తమకు సంతృప్తిని కలిగించాయని అన్నారు. సదస్సు ద్వారా తెలుసుకున్న మెలకువలు తమ దైనందిన ఆచరణాత్మక విధానానికి (క్లినికల్ ప్రాక్టీస్) ఉపయోగపడతాయని, సంక్లిష్టమైన గుండె శస్త్ర చికిత్సలను నిర్వహించే సామర్థ్యాన్ని మెరుగుపరుస్తాయని అభిప్రాయపడ్డారు.

# హైదరాబాద్‌లో 'ఓపెన్‌టెక్స్ట్' కార్యాలయం ప్రారంభం

- రీజియన్ వర్క్‌ఫోర్స్‌లో పెట్టుబడి 25 శాతం వృద్ధి
- ఓపెన్‌టెక్స్ట ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్, చీఫ్ ప్రొడక్ట్ ఆఫీసర్ ముహి మజ్జౌబ్



హైదరాబాద్, 11 జూన్ 2024: 'ఓపెన్‌టెక్స్ట్' నూతన కార్యాలయాన్ని హైదరాబాద్‌లో ప్రారంభించారు. గచ్చిబౌలిలోని ఫీనిక్స్ టెక్ జోన్ అక్విలా టవర్ బీ వద్ద ఉన్న ఈ కార్యాలయం నాలుగు అంతస్తులలో విస్తరించి ఉంది. ఈ సందర్భంగా ఓపెన్‌టెక్స్ట ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్, చీఫ్ ప్రొడక్ట్ ఆఫీసర్ ముహి మజ్జౌబ్ మాట్లాడుతూ గత రెండేళ్లలో రీజియన్ వర్క్‌ఫోర్స్‌లో పెట్టుబడి 25 శాతం వృద్ధిని నమోదు చేసిందన్నారు. భవిష్యత్తులో కంపెనీ ఆశించిన నిరంతర వృద్ధికి పునాదిగా ఉపయోగపడుతుందని తెలిపారు. ఇది కంపెనీ ఇంజనీరింగ్ కార్యకలాపాలకు కేంద్రంగా పని చేస్తుందన్నారు. హైదరాబాద్ డెవలప్‌మెంట్ సెంటర్‌లోని ఇంజనీర్లు వ్యాపార క్లౌడ్‌ల కోసం ప్రొడక్ట్ డెవలప్‌మెంట్ కార్యక్రమాలకు నాయకత్వం వహించనున్నారని చెప్పారు. కంపెనీ గ్లోబల్ ఏఐ ఆవిష్కరణలలో కీలక పాత్ర పోషిస్తుందన్నారు. ప్రపంచవ్యాప్తంగా వినియోగదారులకు సేవలందించడంలో కీలక పాత్ర పోషిస్తుందన్నారు. బెంగళూరు, హైదరాబాద్, చెన్నైలో ఆరు వేల మందికి పైగా ఉద్యోగులు కలరన్నారు. భారతదేశంలోని పనిలో ఏఐ, కంటెంట్, వ్యాపార నెట్‌వర్క్, సైబర్ సెక్యూరిటీ, డెవలపర్,దేవ్‌ఓపీఎస్, ఐటీ ఆపరేషన్స్ క్లౌడ్‌లలో గల ఉత్పత్తిపై దృష్టి పెడుతున్నామని తెలిపారు. ఇది క్రాప్ ఇంటర్న్‌లు, గ్రాడ్యుయేట్‌లకు వర్క్ బేస్‌గా కూడా ఉపయోగపడుతుందన్నారు. లోకల్ టాలెంట్ ను వెలికి తీయడంలో భాగంగా ఓపెన్‌టెక్స్ట్ 2010 నుంచి హైదరాబాద్‌లో ఇంటర్న్‌షిప్ ప్రోగ్రామ్ నిర్వహిస్తుందని తెలిపారు. ఈ ఇంటర్న్‌లలో సుమారు 40శాతం మంది ఓపెన్‌టెక్స్ట్‌లో పూర్తి స్థాయి ఉద్యోగులుగా మారారన్నారు. గ్రాడ్యుయేట్‌లకు ఉద్యోగ అవకాశా లు అందిస్తున్నామని తెలిపారు. హైదరాబాద్‌లో కార్యకలాపాల విస్తరణ భారతదేశంలో ఆవిష్కరణ, వృద్ధికి మా నిబద్ధతకు నిదర్శనమన్నారు. ప్రొడక్ట్ డెవలప్‌మెంట్ కోసం మా సామర్థ్యాన్ని బలోపేతం చేయడం, గ్లోబల్ ఇన్నోవేషన్ ప్రయత్నాలను నడపడంలో కీలక పాత్ర పోషిస్తున్న మా హైదరాబాద్ బృందం ప్రతిభ, అంకిత భావాన్ని ఇది ప్రతిబింబిస్తుందని తెలిపారు. 2009లో ఇక్కడ మా కార్యకలాపాలు ప్రారంభించామని పేర్కొన్నారు.



# రామ్దాస్ అతువాలేకు మంత్రి పదవి హర్షణీయం : మల్లు శివరామ్



సోమాజిగూడ/మేజర్ న్యూస్: ప్రదాని నరేంద్ర మోదీ మంత్రి వర్గంలో మూడు దశాబ్దాలుగా బడుగు, బలహీన వర్గాల సామాజిక న్యాయం, సాధికారత కోసం పోరాడుతున్న రామ్దాస్ అతువాలేకు మరోసారి మంత్రిగా అవకాశం కల్పించడం సంతోషించదగ్గ విషయమని సీనియర్ కాంగ్రెస్ నాయకుడు, ఏఆర్ మల్లు ఫౌండేషన్ వ్యవస్థాపకుడు మల్లు శివరాం అన్నారు. మంగళవారం కేంద్ర మంత్రి రామ్దాస్ను ఢిల్లీలోని ఆయన నివాసంలో కలిసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా శివరాం మాట్లాడుతూ అన్ని వర్గాల వారికి సామాజిక న్యాయం, సాధికారత లభించినప్పుడే అంబేద్కర్ ఆశయాలు నేరవేరినట్లని ఎన్నోమార్లు రామ్దాస్ అతువాలే చెప్పేవారని ఆయన అన్నారు. తన తండ్రి స్వర్గీయ మల్లు అనంత రాములు కూడా కాంగ్రెస్ పార్టీకి కొన్ని దశాబ్దాల పాటు సేవలు అందించారు. ఆయన మాజీ ప్రధాని ఇందిర గాంధి గారికి ఎంతో నమ్మకంగా మెలిగారని తాము ఎ.ఆర్.మల్లు ఫౌండేషన్ ద్వారా అనేక సేవాకార్యక్రమాలు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

# చిన్న పట్టణాల నుంచి మ్యూచువల్ ఫండ్ పెట్టుబడులలో పెరుగుదల

### - బంధన్ ఏఎంసీ సీఈవో విశాల్ కపూర్

సోమాజిగూడ/మేజర్ న్యూస్: పెద్ద నగరాలతో పోలిస్తే చిన్న పట్టణాల్లో మ్యూచువల్ ఫండ్ పెట్టుబడులు గణనీయంగా పెరిగాయని బంధన్ ఏఎంసీ సీఈవో విశాల్ కపూర్ తెలిపారు. ఆర్థిక పరిస్థితులు, ఆర్థిక వృద్ధి, పరిశ్రమ ప్రయత్నాలు, పెట్టుబడిదారుల సెంటిమెంట్, ఫిన్టెక్ వృద్ధి, సంపద సృష్టి ఇవన్నీ మ్యూచువల్ ఫండ్ పెట్టుబడుల పెరుగుదలకు ఆజ్యం పోసిందన్నారు. మ్యూచువల్ ఫండ్ ఆస్తులలో (ఏయూఎం) ముంబయి వాటా మార్చి 2017లో 42 శాతం నుంచి 2023 మార్చిలో 27 శాతానికి పడిపోయిందని తెలిపారు. దుర్గాపూర్, కోట వంటి చిన్న నగరాలు ఏయూఎం పెరుగుదలను ఉందన్నారు. డైరెక్ట్ ప్లాన్ మ్యూచువల్ ఫండ్ స్కీమ్లలో రిటైల్ బీ–30 (టాప్ 30 నగరాలు దాటి) ఫోలియోలలో వృద్ధి ఎప్రిల్ 2024లో 52 శాతం, టీ–30 ఫోలియోలలో 39 శాతం వృద్ధిని అధిగమించిందని పేర్కొన్నారు. మార్చి 2024 చివరి నాటికి.. రిటైల్ బీ–30 ఫోలియోలు 26 మిలియన్ల టీ–30 ఖాతాలతో పోలిస్తే 28.1 మిలియన్లుగా ఉన్నాయన్నారు. ఆర్థిక వ్యవస్థ వృద్ధి చెందుతున్నందున.. ఈక్విటీలలో పెట్టుబడి పెట్టడానికి ఎక్కువ మంది మ్యూచువల్ ఫండ్స్ వైపు మొగ్గు చూపుతున్నారని తెలిపారు. చిన్న పట్టణాల్లోని పెట్టుబడిదారులను ఆకర్షించే అనేక ప్రయోజనాలను అందిస్తూ సిప్ ఈ వృద్ధికి ప్రధాన చోదకంగా ఉందన్నారు. క్రమబద్ధమైన పెట్టుబడులను ప్రోత్సహించడం ద్వారా ఆర్థిక క్రమశిక్షణను పెంపొందిస్తుందన్నారు. పెట్టుబడిదారులు దీర్ఘకాలిక ఆర్థిక లక్ష్యాలకు కట్టుబడి ఉండటానికి సహాయపడుతుందని తెలిపారు. సిప్లు రూపాయి ధర సగటును ప్రభావితం చేస్తాయన్నారు. పెట్టుబడిదారులు ధరలు తక్కువగా ఉన్నప్పుడు ఎక్కువ యూనిట్లను, ధరలు ఎక్కువగా ఉన్నప్పుడు తక్కువ యూనిట్లను కొనుగోలు చేయడానికి ఆసక్తి చూపుతారని తెలిపారు. మార్కెట్ అస్థిరత ప్రభావాన్ని తగ్గిస్తుందన్నారు. ప్రత్యేకంగా రాబడిని తిరిగి పెట్టుబడి పెట్టినప్పుడు, ముందుగానే ప్రారంభించడం, ఎక్కువ కాలం పెట్టుబడి పెట్టడం ప్రాముఖ్యతను నొక్కి చెబుతుందన్నారు. సిప్లు పెట్టుబడిదారులను చిన్న మొత్తాలతో ప్రారంభించటానికి వీలు కల్పిస్తాయని పేర్కొన్నారు. సంపద సృష్టి సరసమైనదిగా చేస్తుందన్నారు. పరిమిత వనరులు ఉన్న వారికి కూడా ప్రోత్సహిస్తుందన్నారు. ఆర్థిక ఒత్తిడి లేకుండా క్రమంగా పోర్ట్ఫోలియో వృద్ధిని అనుమతిస్తుందన్నారు. మ్యూచువల్ ఫండ్ల ద్వారా సంపద సృష్టిలో పాల్గొనడానికి చిన్న పట్టణాల్లోని వ్యక్తులకు సాధికారత కల్పించడంలో సిప్లు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. తద్వారా ఈ ప్రాంతాలలో మ్యూచువల్ ఫండ్ పోర్ట్ఫోలియోల వృద్ధికి గణనీయంగా దోహదపడుతుందని పేర్కొన్నారు. మ్యూచువల్ ఫండ్ డిస్ట్రిబ్యూటర్లు సెమీ అర్బన్ పాకెట్స్లో మ్యూచువల్ ఫండ్స్ కోసం మాట్లాడతారన్నారు. పెరుగుతున్న డిమాండ్లో ఎక్కువ భాగం మెట్రోల వెలుపల నుంచి వస్తుందన్నారు. మ్యూచువల్ ఫండ్ టైర్–2, టైర్–3 నగరాల్లో ఉందన్నారు. చిన్న పట్టణాల పెట్టుబడిదారులు ఇప్పుడు బంగారం, రియాల్టీకి మించి చూస్తున్నారన్నారు. మార్చి 2024 నాటికి దాదాపు 26.48 శాతం వ్యక్తిగత ఆస్తులు బీ30 నగరాల్లో, 73.52 శాతం టీ30 నగరాల్లో ఉన్నాయన్నారు. బీ30 నగరాలు ఇప్పటికే గణనీయమైన భారతీయ మ్యూచువల్ ఫండ్ మార్కెట్లో నాలుగింట ఒక వంతు పైగా ఉన్నాయన్నారు. సెప్టెంబర్ 2014, ఫిబ్రవరి 2024 మధ్య, మ్యూచువల్ ఫండ్ ఫోలియోల సంఖ్య 3.95 కోట్ల నుంచి 17.79 కోట్లకు పెరిగిందన్నారు. ఇది 2014 సంవత్సరం నుంచి ఫోలియోలలో 350.38 శాతం పెరుగుదల అన్నారు. గత పది సంవత్సరాలలో 16.24 శాతం సీఏజీఆర్ (సంయుక్త వార్షిక వృద్ధి రేటు) వద్ద ఫోలియోలు పెరిగాయని, పొదుపు ఆర్థికీకరణ స్పష్టంగా కనిపిస్తుందని తెలిపారు.

# కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గోపాల్ ముదిరాజ్ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :బడుగు బలహీన వర్గాల బిడ్డ పూల నాగరాజు జన్మదిన సందర్భంగా సీనియర్ చంపపేట్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గోపాల్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఘనంగా జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా స్నేహితులు శ్రేయోభిలాషులు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో కోయలకొండ సునీల్ కుమార్, ఆల వెంకటరెడ్డి ,గ్యారాల శ్రీకాంత్ గౌడ్, నరేందర్ గౌడ్, కిరణ్ గౌడ్, నాగరాజ్ గుప్తా, లక్ష్మణ్ యాదవ్ ,మహేష్, కిరణ్ ,సీఎం జగదీష్ గౌడ్, శివ గౌడ్ ,చేగోని మల్లేష్ గౌడ్ ,కొండ యాదగిరి ,గౌని భాను ప్రకాష్ రెడ్డి, మక్సుద్ భాయ్ ,రామ్ లక్ష్మణ్, బైగండ్ల రాము, గౌస్ మహమూద్ ,దానయ్య, ఏమ్మా భాష, నరసింహారెడ్డి, ఊరకొండ రమాదేవి ,అమల ముదిరాజ్ ,ప్రసన్న ,కార్తీక్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# వర్తమాన రాజకీయాలు - భవిష్యత్ కార్యాచరణ

## తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర కమిటి సభ్యుడు బెజ్జంకి ప్రభాకరాచారి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః గత పది సంవత్సరాలుగా కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి దేశంలో ప్రజాస్వామ్యం, లౌకిక వాదం, సామ్యవాదం, ప్రాథమిక హక్కులు అనే పదాలను రాజ్యాంగంలో లేకుండా చేయాలని మొత్తంగా రాజ్యాంగాన్ని మార్చాలని, అధ్యక్ష తరహా పాలన తీసుకొని రావాలని, ఈ దేశాన్ని మత ప్రాతిపాదికన పరిపాలించాలని, ముస్లిం, క్రిష్టియన్, మైనార్టీ మతస్తులపై విద్వేష రాజకీయాలను పెంచి పోషించే పని చేసింది. మరొక ప్రక్కన ప్రభుత్వ రంగాన్ని బలోపేతం చేయడంలో నమిగ్నమై ఉన్నది. ఆర్ఎస్ఎస్ సిద్ధాంతానికి అనుగుణంగా దేశంలోని సకల సంపదలు, పరిశ్రమలు, భూమి కొద్ది మంది దేశీయ పెట్టుబడిదారులకు అప్పగించే గట్టి ప్రయత్నంలో భాగంగా దేశ వ్యాప్తంగా నల్ల చట్టాలను, అప్రకటిత నిర్భంధాన్ని కొనసాగిస్తు అర్ధసైనిక బలగాలతో మధ్య భారతాన్ని చుట్టు ముట్టి అమాయకులైన ఆదివాసీలను, వారికి అండగా ఉన్న మావోయిస్టులను వందల, వేల మందిని చంపి వేస్తున్నారు. విద్యావంతులు, మేదావులు, సామాజిక కార్యకర్తలను అర్బన్ నక్సల్స్ పేరుతో తప్పులు ఆరోపణలు ప్రచారం చేస్తున్నారు. ఫోటా వంటి అక్రమ కేసులను మోపుతున్నారు. అనేక రాష్ట్రాల్లో ప్రాంతీయ పార్టీలను చీల్చి అక్కడి ప్రభుత్వాలను తన గుప్పిట్లోకి తెచ్చుకున్నది. రైతు వ్యతిరేక న ల్ల చట్టాలను అమలు చేయడానికి ప్రయత్నించింది. ఎన్.ఆర్.సి వంటి మత తప్రాతిపాదిక విభజన అంశం ముందుకు తెచ్చింది. నోట్లు రద్దు చేయడం వల్ల పేద, మధ్య తరగతి ప్రజలు ఆర్థికంగా, సామాజికంగా అనేక కష్టాలను ఎదుర్కొన్నారు. కరోనా వ్యాధి సందర్భంలో కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం వల్ల సరైన వైద్యం దొరక్క అనేక మంది చనిపోయారని వ్యాస కర్త బెజ్జంకి వాపోయారు. ప్రతి పార్లమెంట ఎన్నికల సందర్భంలో చైనా, పాకిస్థాన్, బంగ్లాదేశ్ సరిహద్దుల్లో యుద్ధ వాతావరణం సృష్టించి అమాయక ప్రజల ఓట్లను కొల్లగొట్టేవారు. ఆహారపు అలవాట్లను, కొట్టుబొట్టును నియంత్రించాలని మానసిక పోలిసింగ్ ఎక్కువైంది. ఇటువంటి దురదృష్టం నుండి దేశ ప్రజలు విముక్తి కావాలని కోరుతున్నారనే మాట వాస్తవ ం 2024 ఎన్నికలలో రానే వచ్చిందన్నారు. భారతదేశ వ్యాప్తంగా మూడు దశల పార్లమెంట్ ఎన్నికలలో మళ్లీ బిజెపి నాలుగు వందల సీట్లలో అధికారంలోకి రాఆలని ఎన్నో కళలు కన్నది. ప్రతిపక్షంలో ఉన్న జాతీయ కాంగ్రెస్ పార్టీకి నూతన జవసత్వాలను అందించడానికి అన్నట్లు రాముల్ గాంధీ, ప్రియాంక గాంధీలు దేశ వ్యాప్తంగా భారత్ జోడో యాత్ర పేరుతో అన్ని రాష్ట్రాల్లో పర్యటించి కాంగ్రెస్ పార్టీ ఓటు బ్యాంక్‌ను బలోపేతం చేశారు. విశాల ప్రాతిపాదికన మిత్ర పక్షాన్ని ఐక్యం చేసి ఇండియాగా పోటీ చేశారు. గట్టి పోటీని ఇచ్చారు. ఫలితంగా బిజెపి రెండు వందల నలభై సీట్లతో సరిపెట్టుకోవాల్సి వచ్చిందని, మిత్ర పక్షాల కూటమిపై ఆధారపడి ఎన్డీయేగాప్రభుత్వాన్ని ఏర్పాటకు సరిపోయే మెజారిటీ తో బయట పడ్డదన్నారు. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ నుండి టీడీపి నేత నారా చంద్రబాబునాయుడు, బీహార్ ముఖ్యమంత్రి నితీష్‌కుమార్‌లు కీలక భూమిక నిర్వహించే స్థితిలో ఉన్నారని వివరించారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో రాజకీయ చాణుక్యుడుగా పేరు తెచ్చుకున్న వ్యక్తి ప్రపంచ బ్యాంకు సి.ఈ.ఓగా ప్రకటించుకునన వ్యక్తి ఆర్ధిక సంస్కరణలకు ఆద్యుడు అయిన వాడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు నక్సలైట్ల అంశాన్ని ఎన్నికల ఎజెండాగా పోటీ చేసి ప్రజల తిరస్కరణకు గురైన చంద్రబాబు నాయుడు ఇపుడు కేంద్రంలో బిజెపికి మార్గదర్శకంగా ఉండడం చూస్తుంటే దేశం పెనం మీద నుంచి పొయ్యిలో పడ్డట్లు అయిందన్నారు. ఇప్పటి వరకు మతోన్మాదం ఒక్కటే యుద్ధరంగంలో ప్రత్యక్షంగా ఉండేది, సామ్రాజ్యవాదంతో కూడా యుద్ధం చేయాల్సి ఉంటుందన్నారు. ప్రజలు, ప్రజాస్వామిక వాదులు గమనించాల్సిన విషయం నేటి రాజకీయాల్లో తొలిసారిగా పార్లమెంటరీ పార్టీకి ఎవరికి పూర్తిమెజారిటీ ఇవ్వకుండా ఎన్నికల ఫలితాలను ఇవ్వడం చూస్తుంటే ఈ దేశంలో మత రాజకీయాలను నిర్ద్వంద్వంగా వ్యతిరేకించారని, అదే క్రమంలో ప్రతిపక్షాన్ని భుజం తట్టి నిలబెట్టిన ట్లు తీరు వెనక దేశ వ్యాప్తంగా బుద్ధి జీవులు, ఆలోచనావాదుల కృషి వెలకట్టలేనంత ఉన్నది. ఇది కొనసాగాలి. ముఖ్యంగా హిందీ రాష్ట్రాల్లో బిజెపి గెలవడానికి, ఇక్కడి ప్రజలు ఓట్లు వేయడానికి ప్రధాన కారణం అవిద్య, మూఢనమ్మకాలు, అంటరానితనం, కులవివక్షత, ఆర్థిక అసమానతలకు వ్యతిరేకంగా అక్కడి ప్రజలను చేత న్యవంతులను చేయడమే పరిష్కారమని వ్యాసకర్త బెజ్జంకి వివరించారు.తెలంగాణ రాష్ట్రంలో సుదీర్ఘ పోరాటం అనంతరం 60 సంవత్సరాల తర్వాత అనేక మంది త్యాగాల ఫలితంగా భోగోళిక తెలంగాణ సాధ్యమైంది. వట్టికోట అళ్వారు స్వామి, దాశరథి, కాళోజీ నారాయణరావు, బియ్యాల జనార్ధన్, ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్, బెల్లి లలిత, కనకాచారి, మారోజు వీరన్న, శ్రీకాంతాచారి, పోలీసు కృష్ణయ్య ఇలా చెప్పుకుంటూ పోతే వేలాది అమరుల త్యాగాల ఫలితమే తెలంగాణ రాష్ట్రం. తెలంగాణ పోరాట అమరవీరుల ఆకాంక్షలు నెరవేర్చే బాధ్యత మనందరిపై ఉంది. ఉద్యమ కారుల ఆకాంక్షలు నెరవేర్చుడానికి మరొక పోరాటానికి సిద్ధం కావలసినటువంటి బాధ్యత కూడా తెలంగాన ఉద్యమకారులందరిపై ఉన్నది. తెలంగాణ రాష్ట్ర సమితి ఒక ఉద్యమ పార్టీగా ప్రస్థానం ప్రారంభించి ఫక్తు రాజకీయ పార్టీగా మారి తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమానికి వ్యతిరేకంగా పని చేసినటువంటి అనేక మంది వ్యక్తులను తనలో కలుపుకొని తెలంగాణ వచ్చిన తదుపరి 10 సంవత్సరాల కాలంలో రాష్ట్ర ప్రభుత్వాన్ని పాలించింది. కానీ తన పది సంవత్సరాల పరిపాలనలో నిజమైన తెలంగాణ ఉద్యమకారులకు తీరని నిరాశను, నిస్పృహను మిగిల్చింది. తెలంగాణ రాష్ట్రంలో తెలంగాణ వస్తే 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని ఇచ్చిన హామీని నిర్లక్ష్యం చేసింది. తెలంగాణ ఉద్యమకారులపై పెట్టిన కేసులను ఎత్తి వేయలేదు. ఉద్యోగ, ఉపాధ్యాయుల న్యాయమైన సమస్యల పరిష్కారం చేయలేదు. మాటల్లో బంగారు తెలంగాణ అంటూ అప్పుల తెలంగాణ, నిరుద్యోగుల తెలంగాణ, ఆత్మహత్యల తెలంగాణగా మార్చింది. ఇచ్చిన హామీలను ఏ ఒక్కటి నెరవేర్చలేదు. తెలంగాణ రాష్ట్రంలో అప్రకటిత నిర్బంధ వాతావరణాన్ని సృష్టించారు. ఫలితంగా 2024 ఎన్నికల్లో తెలంగాణ ప్రజలు బి.ఆర్.ఎస్‌గా మారిన టీఆర్ఎస్‌ను కాదని మళ్లీ కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారు. ప్రభుత్వవ్యతిరేకత, విద్యావంతులు, మేదావులు, విద్యార్థుల సహకారంతో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది. ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో నిజాయితీ, నైతికత, పారదర్శకత పాటించాలి, నిరుద్యోగులకు ప్రభుత్వం ఉద్యోగాల భర్తీ, ఉద్యోగ, ఉపాధ్యాయుల న్యాయమైన సమస్యల పరిష్కారం, మహిళలు, రైతు, కూలీలు, అసంఘటిత కార్మికులు, చేతివృత్తుల వారికితగిన అభివృద్ధి సంక్షేమం కార్యక్రమాలకు శ్రీకారంచుట్టాలి. ప్రజా సమస్యల పరిష్కారం గురించి ఆలోచించే, మాట్లాడే అన్ని రకాల ప్రజా సంఘాలకు స్వేచ్ఛగా మాట్లాడే అవకాశం కల్పించడం ద్వారా ఎప్పటికపుడు ప్రజా సమస్యల గురించి తెలుసుకోవడానికి తక్షణమే పరిష్కరించడానికి తద్వారా క్షేత్ర స్థాయిలో ప్రభుత్వ వ్యతిరేకవతను తగ్గించడానికి ప్రజా సంఘాలుఉ సేఫ్టీ వాల్స్‌గా ఉపయోగపడతాయి అనే విషయాన్ని అధికారంలో ఉన్న రాజకీయ పార్టీలు గ్రహించాలి. ఇది తెలియకనే బీఆర్ఎస్ ఓడిపోయిందని బెజ్జంకి వెల్లడించారు. తెలంగాణ ఉద్యమ కారులందరు గత పోరాటాలను, తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు తర్వాత గడచిన పది సంవత్సరాల కాలంను సమీక్షించుకొని భవిష్యత్తు కార్యాచరణ రూపొందించుకొని ఉద్యమ పోరాట కాలంలోని లోపాలను సవరించుకొని నూతన ఉత్తేజంతో అమరుల ఆకాంక్షలను సాధించుకోవడానికి తెలంగాణ అమరుల త్యాగాల స్ఫూర్తిని అందిపుచ్చుకొని ప్రజాస్వామ్య, సామాజిక తెలంగాణ రాష్ట్రం సాధన దిశగా అడుగులు వేద్దాం.

# ది ఓరియంటల్ గ్రిల్‌ను ప్రారంభించిన హయత్



హైదరాబాద్ మేజర్ న్యూస్ : పాకశాస్త్ర నైపుణ్యం యొక్క కొత్త శకానికి నాంది పలుకుతూ, హయత్ హైదరాబాద్ గచ్చిబౌలి – ది ఓరియంటల్ గ్రిల్ ను వైభవముగా ప్రారంభించినట్లు వెల్లడించింది. ఇది సమకాలీన తెప్పన్యాకీ రెస్టారెంట్. ఇది థాయ్, ఇండోనేషియా మరియు వియత్నామీస్తో సహా జపనీస్ మరియు ఇతర ఫార్ ఈస్టర్న్ వంటకాల యొక్క శక్తివంతమైన ఎంపికను అందిస్తుంది. ఈ వంటకాలు మీ కళ్ల ముందే తెప్పన్యాకీ గ్రిల్స్ లైవ్గా తయారుచేయబడతాయి. ఈ రెస్టారెంట్ మీకు కనిపించేది తినండి! అనే తత్వశాస్త్రాన్ని స్వీకరించింది, ఇది భోజన అనుభవంలో పారదర్శకత మరియు ఆహ్లాదకరమైన అనుభూతుల చుట్టూ తిరుగుతుంది. ప్రతిభావంతులైన చెఫ్లు తమ ఆకట్టుకునే నైపుణ్యాలను మరియు ఆకర్షణీయమైన థియేట్రికల్లను ప్రదర్శిస్తారు, అతిథుల భోజనాన్ని అద్వితీయమైన అనుభవాల ప్రదర్శనగా మార్చడం వల్ల, ఆశ్చర్యపోతారు హయత్ గచ్చిబౌలి లో , అతిథులకు సాధారణ భోజన అనుభవాన్ని మించిన మరువలేని క్షణాలను సృష్టించేందుకు మేము ప్రయత్నిస్తున్నాము. – ది ఓరియంటల్ గ్రిల్ పరిచయంతో, మేము జపనీస్ మరియు ఇతర విస్తృత శ్రేణి ఆహార రుచులను అందించడం ద్వారా హైదరాబాద్లోని పాక శాస్త్ర దృశ్యాన్ని మార్చాలని చూస్తున్నాము. థాయ్, ఇండోనేషియా మా వంటలలో మునిగి తేలేందుకు మరియు మరేచోటా కనిపించని రీతిలో, భోజనాల అనుభవం యొక్క ప్రతిష్టాత్మకమైన జ్ఞాపకాలతో బయలుదేరడానికి మేము హామీ ఇస్తున్నాము. అని సోమనాథ్ దే జనరల్ మేనేజర్ అన్నారు. ది ఓరియంటల్ గ్రిల్లోని ఆహ్లాదకరమైన వాతావరణం, ఉల్లాసమైన సంభాషణలు మరియు వినోదం భోజన అనుభవాలను మెరుగుపరుస్తాయి, ఇది అద్భుతమైన వంటల రుచులు వలె ఆహ్లాదకరంగా ఉంటుంది.

# లయోలా కళాశాల వద్ద, ఎమ్. ఎమ్. టి. ఎస్. రైల్వే స్టేషన్ ఏర్పాటులో ముందడుగు

### స్థల పరిశీలన జరిపిన రైల్వే అధికారి సిన్హా.

### హర్షం వ్యక్తం చేసినా రైల్వే స్టేషన్ సాధన సమితి.



ఆల్వాల్, మేజర్ న్యూస్ : ఆల్వాల్ సర్కిల్ 134 డివిజన్ లయోల కళాశాల వద్ద ఆల్వాల్ చుట్ట ప్రక్కల కాలనీలు,కళాశాల విద్యార్థులకు ఎమ్. ఎమ్. టి. ఎస్.రైల్వే స్టేషన్ ఏర్పాటుతో సేవలు అందేలా చూడాలని స్థానిక కార్పొరేటర్ చింతల విజయం శాంతి ఆధ్వర్యంలో ఎమ్. ఎమ్. టి. ఎస్., రైల్వే స్టేషన్ సాధన సమితి ప్రతినిధులు మల్కాజ్గిరి నియోజక వర్గ శాసన సభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి చొరవతో సికింద్రాబాద్ డివ్యూటీ రిజనల్ మేనేజర్ కు గతంలో లో వినతి పత్రం అందజేసిన విషయం తెలిసిందే. ఆ ప్రయత్నం లో భాగంగా మంగళవారం సికింద్రాబాద్ రైల్వే అధికారి సిన్హా, స్థానిక ఎమ్. ఎమ్. టి. ఎస్., సాధన కమిటీ ప్రతినిధులతో కలసి లేయోల లెవెల్ క్రాసింగ్ వద్ద రైల్వే స్టేషన్ ఏర్పాటుకు సాధ్యాసాధ్యాలను, స్థలం పరిశీలన జరిపారు. రైల్వే స్టేషన్ ఏర్పాటు చేసే విషయం లో సాధ్య సాధ్యాలను పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ పూర్తి వివరాలతో నివేదిక రూపొందించి ప్రధాన కార్యాల్యానికి సమర్పిస్తామన్నారు. లేయోల కళాశాల ఎమ్. ఎమ్. టి. ఎస్., ఏర్పాటుకోసం షన్ ఏర్పాటుకు రైల్వే స్టేషన్ సాధన సమితి, తో పాటు మల్కాజ్గిరి శాసన సభ్యులు మర్రి రాజా శేఖర్ రెడ్డి,,కార్పొరేటర్ చింతల విజయ శాంతి శ్రీనివాస్ రెడ్డి కృషితో ఎమ్. ఎమ్. టి. ఎస్. రైల్వే స్టేషన్ ఏర్పాటుకు ప్రయత్నాలు ప్రారంభమయ్యాయని రైల్వే స్టేషన్ సాధన సమితి అధ్యక్షులు మహేందర్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న ఎమ్. ఎమ్. టి. ఎస్., స్టన్లు భూదేవినగర్, సుచిత్ర కు చాలాదూరం లో ఉన్నాయన్నారు. దీనితో స్థానిక వాసులు రైల్వే సేవలను వినియోగించుకోలేక పోతున్నారు. లెవల్ క్రాసింగ్ సమీపంలోఎమ్. ఎమ్. టి. ఎస్. స్టేషన్ ఏర్పాటుతో సుమారు 30కాలనీలకు చెందిన ప్రజలకు, ల్యోలా కళాశాలల్లో చదువుకుంటున్న 10,000మంది విద్యార్థులకు సౌకర్యంగా ఉంటుందని వివరించారు. ఈ కార్యక్రమంలో సభ్యులు వి. శ్రీనివాస్ రెడ్డి, విశ్రాంత రైల్వే అధికారి నూర్ మహమ్మద్ అలీ, మురళి కృష్ణ, లేయోల కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.



కాప్రా,మేజర్ న్యూస్. కాప్రా డివిజన్ యాదవబస్తీలో కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి మంగళవారం పర్యటించారు. ఈ సందర్భంగా బస్తీ సమస్యలను అడిగి సమస్యలు తెలుసుకున్నారు.. యాదవబస్తీలో భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు , మ్యాన్ హోల్ సిల్ట్ తీసినంగా వెంటనే లిఫ్ట్ చేయాలని , కొత్త మ్యాన్ హోల్ కవర్ల ఏర్పాటు , చెన్నకేశవ టెంపుల్ నుండి బొడ్రాయి వరకు నూతన 1ఫీట్ భూగర్భ వ్యవస్థ ఏర్పాటు, బస్తీలో సి సి రోడ్లు , ప్యాచ్ హాల్స్ , రోడ్ కటింగ్ జరిగిన చోట ప్యాచ్ లు వేయుట , మాన్ హోల్స్ లో పెండ వేయకుండా బటివాసులు పేడను తరలించుటకు ఏర్పాటు , బస్తీవాసులు ఇళ్లలోని చెత్తను వీధుల్లో ,ఖాళీ స్థలాలలో వేయకుండా శానిటేషన్ సిబ్బందికి సూచనలు , వీధుల్లో ఉన్న చెత్తను , డేబ్రీస్ తొలగించుట కు శానిటేషన్ సిబ్బందికి ఆదేశాలు చేశారు . వీధి దీపాల ఏర్పాటు , నాలుగు స్తంభాలు , త్రి పేస్ లైన్ ఏర్పాటు, విద్యుత్ తీగలకు తగలకుండా చెట్ల కొమ్మలు తొలగించుటకు ఎలక్ట్రికల్ ఆధారులకు హార్టికల్చర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమం లో అభిషేక్ , జవాన్లు రామ కృష్ణ ,కృష్ణ సిబ్బంది , కాప్రా కాంగ్రెస్ నాయకులు బస్తీవాసులు పాల్గొన్నారు.

## ఆల్వాల్ పి. ఎస్. పరిధిలో గుర్తుతెలియని మృత దేహం



ఆల్వాల్, మేజర్ న్యూస్ : ఆల్వాల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని లోతుకుంట ఐ. జె. యూ. కళాశాల గేట్ సమీపంలో మంగళవారం గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైనట్లు ఆల్వాల్ పోలీసులు తెలిపారు. మృతుడికి 60 సంవత్సరాల వయస్సు ఉంటుందని, వివరాలు ఏమైనా తెలిస్తే ఆల్వాల్ పోలీసులను సంప్రదించాలని తెలిపారు.

## థాపర్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ బి. ఈ , బి. టెక్ ప్రోగ్రామ్లలో అకడమిక్ ఎక్సలెన్స్‌లో దరఖాస్తుల ఆహ్వానం

THAPAR INSTITUTE
OF ENGINEERING & TECHNOLOGY
(Deemed to be University)

సోమాజిగూడ/మేజర్ న్యూస్: థాపర్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ టెక్నాలజీ (డీమ్డ్ యూనివర్సిటీ) తన బీఈ/బీటెక్ అడ్మిషన్ 2024 కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తోంది. జే. ఈ . ఈ. మెయిన్ 2024 యొక్క ఆల్ ఇండియా ర్యాంక్ మరియు గ్రేడ్ 12 పి .సి.ఎం మెరిట్లను పరిగణనలోకి తీసుకుని అడ్మిషన్లు ఇవ్వబడతాయి. లాటరల్ ఎంట్రీ అడ్మిషన్లు డిప్లొమా హోల్డర్లు 10వ తరగతి తర్వాత మూడేళ్ల వ్యవధితో లేదా గ్రేడ్ 12వ తరగతి తర్వాత రెండేళ్ల డిప్లొమాతో కనీసం 60% (/ కోసం 55%) పొందగలరు. ఈ సంస్థ వివిధ శాఖలలో 3,000 కంటే ఎక్కువ సీట్లను అందిస్తుంది. ఆరు దశాబ్దాలకు పైగా పరిశోధనా నైపుణ్యంతో మరియు భారతదేశంలోని ప్రధాన ఇంజనీరింగ్ సంస్థలలో (నేషనల్ ఇనిస్టిట్యూషనల్ ర్యాంకింగ్ ఫ్రేమ్వర్క్) 20వ స్థానంలో ఉంది, టి. ఐ . ఈ.టి అనేది ఇంజనీరింగ్కు ప్రధాన మరియు ఇష్టపడే గమ్యస్థానం. అకడమిక్ ఎక్సలెన్స్ కోరుకునే ఆశావాదులు. టి.ఐ.ఈ.టి అకడమిక్ వ్యత్యాసానికి బలమైన అంకితభావాన్ని కలిగి ఉంది, అర్హత ఉన్న విద్యార్థులకు మెరిట్ మరియు మీన్స్ స్కాలర్షిప్ల ద్వారా గణనీయమైన మద్దతును అందిస్తోంది. గత సంవత్సరం, ఈ మద్దతు కంటే ఎక్కువ మొత్తంలో అనువదించబడింది, ఉన్నత విద్య కలలను అభ్యసిస్తున్న వ్యక్తులకు మరింత సాధికారతను అందించింది.అంతేకాకుండా, ఇంటర్నేషనల్ ఇంజనీరింగ్ ప్రోగ్రామ్ ట్రినిటీ కాలేజ్ డబ్లిన్ వంటి ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రఖ్యాత పార్టనర్ యూనివర్సిటీలకు విద్యార్థులు సజావుగా మారడానికి అవకాశాన్ని అందిస్తుంది. , యూనివర్శిటీ ఆఫ్ క్వీన్స్లాండ్, వర్జీనియా టెక్, టెల్-అవివ్ యూనివర్సిటీ మరియు యూనివర్సిటీ ఆఫ్ న్యూ సౌత్ వేల్స్.థాపర్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ టెక్నాలజీ డైరెక్టర్ డాక్టర్ పద్మకుమార్ నాయర్, ఇంజనీరింగ్ మరియు టెక్నాలజీ యొక్క పరివర్తన స్వభావాన్ని ఎత్తిచూపారు మరియు మన చుట్టూ ఉన్న ఎప్పటికప్పుడు మారుతున్న, డైనమిక్ ప్రపంచానికి అనుగుణంగా ఉండే కీలక పాత్రను నొక్కి చెప్పారు. విద్య అనేది తనను తాను తెలుసుకోవడం, మేధో నమ్రతను సాధించడం మరియు చివరికి అకడమిక్ ఎక్సలెన్స్ ప్రయాణంలో ప్రవేశించడం ద్వారా జీవితానికి సన్నద్ధత అని అర్థం చేసుకోవడానికి అతను విద్యార్థులను ప్రోత్సహిస్తాడు.

## సాజెల్



ఎన్ వీ సాజెల్ రెండో తరగతి చదువుతుంది.వయస్సు ఆరేళ్లు.సాయికుమార్ శామిలి పేరెంట్స్.రవీంద్ర భారతిలో సాజెల్ సంప్రదాయ డాన్స్ తో అలరించింది.డాన్స్ టీచర్ నవ్య. **:ముషీరాబాద్/రవీంద్రభారతి మేజర్ న్యూస్**


## డా. సాయి సుధాను అభినందించిన ఉస్మానియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. బి. నాగేందర్

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్: ఉస్మానియా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో ట్రాన్స్‌ఫ్యూషన్ మెడిసిన్ డిపార్ట్‌మెంట్‌లో సీనియర్ రెసిడెంట్‌గా విధులు నిర్వహిస్తున్న డా. సాయి సుధ ఇటీవల ఉత్తర్‌ప్రదేశ్ రాష్ట్రంలోని నోయిడాలోని జై పీ ఆసుపత్రిలో జరిగిన "నేషన్ ఇమ్యూనోహెమాటాలజీ వెట్ వర్క్ షాప్ అండ్ కాన్ఫరెన్స్‌లో "బీట్ ద ఎగ్జామ్ ఇమ్యూనోహెమాటాలజీ సిరీస్-3లో వర్క్ షాప్‌లో నిర్వహించిన క్విజ్ కార్యక్రమంలో డా. సాయి సుధ తన ప్రతిభను కనబర్చి, మొదటి బహుమతిని సాధించడమేగాక,వైవా పోటీలోకూడ మూడవ బహుమతిని సాధించారు. ఈ సందర్భంగా మంగళవారం ఉస్మానియా ఆసుపత్రి సూపరింటెండెంట్ ఛాంబర్‌లో ప్రత్యేకంగా డా. సాయి సుధాను ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.బి. నాగేందర్ ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం డా. బి. నాగేందర్ మాట్లాడుతూ డా. సాయి సుధ నోయిడాలో జరిగిన వర్క్ షాప్‌లో క్విజ్,వైవా కార్యక్రమంలో పాల్గొని తన ప్రతిభను చాటిచెప్పి,



మొదటి,మూడవ బహుమతులు అందుకుని,ఉస్మానియా ఆసుపత్రి పేరు,ప్రతిష్టలను నిలబెట్టడం ఎంతో ప్రశంసనీయమన్నారు.

## 200మందికి మహానంది పురస్కారాలు ప్రదానం



ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్ : తెలంగాణ మ్యారేజ్ బ్యూరో మీడియేటర్స్ వెల్ఫేర్అసోసియేషన్ ఫౌండర్ బుర్రాశ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో రవీంద్రభారతిలో మహానంది అవార్డులను ప్రదానం చేసారు సుమారు 200మందికి ఈ పురస్కారాలను అందించారు. డా.వకుళాభరణం కృష్ణమోహన్‌రావు, బండ ప్రకాశ్(శాసన మండలి ఉపసభాపతి),హీరో సుమన్ తదితరులు అతిథులుగా హాజరయ్యారు. వివిధ మ్యారేజీ బ్యూరోలో విజయవంతమైన ఫలితాలు సాధించిన ప్రతిభావంతులకు ఈ పురస్కారాలను ప్రదానం చేసారు. భాగ్యలక్ష్మి గంగపుత్ర, పూస శివతేజ,చంద్రవతి, వెంకటస్వామి,ప్రమోద్,స్వప్న,మంజులాగౌడ్, సదానందం సునీతాచారి, రవీంద్ర, రాజేశ్ గంగపుత్ర,జానకీబాయి తదితరులు పాల్గొన్నారు., **-ముషీరాబాద్/ రవీంద్రభారతి,మేజర్‌న్యూస్**

## గోషామహల్ ఎమ్మెల్యే టి. రాజాసింగ్‌కు బెదిరింపు కాల్స్ చేస్తున్న నిందితుడిని అరెస్టు చేసిన సిసిఎస్ పోలీసులు



సిటీ బ్యూరో,మేజర్ న్యూస్: గోషామహల్ ఏమ్మెల్యే టి. రాజాసింగ్‌ను తరచుగా బెదిరింపు కాల్స్ చేయడమేగాక, అతన్ని,కుటుం బాన్ని ఖతం చేస్తామంటూ బెదిరిస్తున్న ఓ నిందితుడిని మంగళవారం నగర సైబర్ క్రైమ్ పోలీసులు అరెస్టుచేసి, అతడిని రిమాండ్‌కు తరలించారు. ఈ కేసుకు సంబంధించి సైబర్ క్రైమ్ డి.సి.పి. తెలిపిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి…. .చాంద్రాయణ్‌గు ట్టలోని ఫూల్‌బాగ్‌కు చెందిన మహ్మద్ యాసీన్ (40),దుబాయ్‌నుంచి తరచుగా ఏమ్మెల్యే రాజాసింగ్‌కు ఫోన్‌కాల్‌చేసి,దుర్భాషలాడడమేగాక, బెదిరిస్తున్నాడు. వి.ఓ.ఐ.పి. కాలింగ్ అప్లికేషన్‌ను ఉపయోగించి,యాధృచ్ఛిక నెంబర్లనుంచి బెదిరింపు కాల్స్ చేస్తున్నట్లు డి.సి.పి. తెలిపారు. అసెంబ్లీ ఎన్నికలలోపు ఏమ్మెల్యేను,అతని కుటుంబ సభ్యులందరిని చంపుతామంటూ బెదిరింపు కాల్స్ రావడంతో,ఏమ్మెల్యే టి. రాజాసింగ్ లిఖిత పూర్వకంగా సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు డి.సి.పి. తెలిపారు. తనను, తన కుటుంబ సభ్యులను చంపుతామని,యు.పి. సి.ఎం. యోగి ఆదిత్యనాథ్‌నుకూడ చంపేందుకు తగిన ప్లాన్ చేసినట్లు ,అసెంబ్లీ సాధారణ ఎన్నికల్లోపు తనను చంపుతామంటూ సెల్‌ఫోన్ 9664800063233 అనే నెంబర్‌ద్వారా బెదిరింపు కాల్స్ వచ్చినట్లు ఏమ్మెల్యే ఫిర్యాదు చేశారు. ఫిర్యాదును అందుకున్న పోలీసులు ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించి,ఏమ్మెల్యే టి. రాజాసింగ్‌కు వస్తున్న బెదిరింపు కాల్స్ డేటాను పూర్తిగా సేకరించి వచ్చిన బెదిరింపు కాల్ నెం.ఐ.ఎం.ఈ.ఐ. నెం.8693290591 01611,ఐ.ఎం.ఈ.ఐ.2 నెం.8693290591 01603తోపాటు మొబైల్ నెం. 966546836395 ఉన్న సిమ్‌కార్డుతో ఒక వివో మొబైల్‌ద్వారా బెదిరిస్తున్నట్లు పోలీసు విచారణలో తేలిందని డి.సి.పి. పేర్కొన్నారు. బెదిరింపు కాల్స్ చేసిన నిందితుడు సౌదీ అరేబియాలో నివసిస్తున్నట్లు,గుర్తించి, తమ పోలీసులు ప్రత్యేకంగా అతన్ని భారతదేశానికి రప్పించేందుకు నిందితుడిమీద లుక్ అవుట్ నోటీస్ సర్క్యూలర్‌ను జారీ చేసి,భారతదేశానికి రప్పించేందుకు తమవంతు పోలీసులు పూర్తి కృషి చేయడం జరిగిందన్నారు. మంగళవారం నిందితుడు శంషాబాద్‌లోని ఏయిర్ పోర్టులో దిగినపుడు,సి.సి.ఎస్. పోలీసులు అతన్ని అరెస్టుచేసి, కోర్టులో హాజరుపరచడం జరిగిందని సైబర్ క్రైమ్ డి.సి.పి. తెలిపారు. ఈ కేసును ఒక ఛాలెంజ్‌గా తీసుకుని,విచారణను శరవేగంగా ధర్యాప్తును చేపట్టి,ఏమ్మెల్యే రాజాసింగ్‌కు తర చుగా దుబాయ్‌నుంచి బెదిరింపు కాల్స్ చేస్తున్న నిందితుడిని అరెస్టు చేయడంలో ఎంతో కీలక పాత్రను పోషించిన సోషల్ మీడియా యూనిట్ సైబర్ క్రైమ్ ఏ.సి.పి. చాంద్ బాషా, ఏ.సి.పి. ఆర్.జి. శివ మారుతిల పర్యవేక్షణలో ఇన్స్‌పెక్టర్ కె. సైదులు నేతృత్వంలో ఎస్.ఐ. ప్రవీణ్‌రెడ్డి, పి.సి. ఎల్. తిరుమలేష్, బి. మణికంఠలు పాల్గొన్నారు.

## 'కావ్యసుధ'కు వట్టికోట ఆళ్వారు స్వామి పురస్కారం



ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్ : ఆర్.హరిశంకర్ కలం పేరు కావ్యసుధ. తెలంగాణ ఆర్టీసీలో ఉద్యోగిగా పనిచేసి ఉద్యోగవిరమణ పొందారు. భాగ్యనగర సాహితీసమితి ప్రధానకార్య దర్శిగా సేవలు అందించారు. తీర్థయాత్రలు, దేవాలయాల ప్రశస్తిపై వీరు నిరంతరం రచనలు చేస్తున్నారు.ఇది కావ్యసుధ ప్రత్యేకత.వట్టికోట ఆళ్వారు స్వామి పురస్కారాన్ని కామన్‌డయాస్ సంస్థనుండి వీరు అందుకోబోతున్నారు.వివిధ సాహితీ కళాసంస్థలనుంచి ఎన్నో బహుతులను పొందారు.పరహితం అభిమతంగా గతం కంటే వర్తమానమే చరిత్ర అని కావ్యసుధ విశ్వశిస్తారు.సాహితీశిరోమణి,ఆధ్యాత్మిక సాహిత్య సామ్రాట్ తదితర బిరుదలను ఆయన పొందారు.

## నివాళి

గణేష్‌నగర్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు బట్ట మల్లికార్జునరావు(64) అకాల మృతిపై కవి బాలగంగాధరయ్య, కాలనీ వాసులు నివాళులు అర్పించారు.తమ ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. కాలనీ అభివృద్ధికి నిరంతరం పాటుపడిన మానవతావాది మల్లికార్జునరావు అని వారు మల్లికార్జునరావు సేవలను గుర్తుచేసుకున్నారు. **-ముషీరాబాద్,మేజర్‌న్యూస్**



కేంద్ర హోమ్‌శాఖ సహాయ మంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన బండి సంజయ్ ని ఢిల్లీ లొ ఆయన నివాసం లో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన బీజేపీ జిల్లా అధ్యక్షులు డా. గౌతమ్ రావు, జుబ్లీహిల్స్ బీజేపీ నాయకులు లంకల దీపక్ రెడ్డి, అట్లూరి రామకృష్ణ, ప్రేమ్ కుమార్, కే.గంగరాజు, తాత రవి తదితరులు. **మేజర్ న్యూస్/ జుబ్లీహిల్స్**

## ఉస్మానియా ఆసుపత్రికి అంబులెన్స్‌ను వితరణ చేసిన మిధాని లిమిటెడ్ సంస్థ

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్: ఉస్మానియా ఆసుపత్రికి మిధాని లిమిటెడ్ సంస్థ అడ్వాన్స్‌డ్ కార్డిక్ లైఫ్ సపోర్ట్ (ఏ.సి.ఎల్.ఎస్.)తో కూడిన ప్రత్యేక అంబులెన్స్‌ను మంగళవారం సి.ఎస్.ఆర్. చొరవతో మిధాని లిమిటెడ్ అనే సంస్థవారు ప్రత్యేకంగా రూపొందించిన అంబులెన్స్‌ను వితరణ చేసి, ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. బి. నాగేందర్‌కు అందజేశారు. అనంతరం డా. బి. నాగేందర్ మాట్లా డుతూ ఈ అంబులెన్స్‌లో ప్రాణాలను కాపాడేందుకు కావల్సిన వైద్య పరికరాలన్ని ఇందులో అందుబాటులో ఉంటాయని, ప్రధానంగా ఆక్సిజన్, వెంటి లేటర్, డెఫిబ్రిలేటర్,మానిటర్ తదితర అత్యవసర వైద్య పరీక్షలకు సంబంధించిన అన్ని రకాల వైద్య పరికరాలు ఉండడంతో,




అత్యవసరంగా గుండె వ్యా.దితో బాధపడుతున్న రోగులకు అన్ని రకాల వైద్య పరీక్షలను అందించేందుకు ఈ అంబులెన్స్ ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఉస్మానియా ఆసుపత్రిమీద,రోగులపట్ల ఎంతో మమకారం, మా నవత్వాన్ని చాటిచెప్పిన మిధాని లిమిటెడ్ సంస్థకు తమ ఆసుపత్రి తరపున ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు డా. బి. నాగేందర్ తెలిపారు.

# రక్త దానం - మహాదానం

- భారత దేశంలో ప్రతి 3 సెకండ్లకు ఒకరికి రక్త మార్పిడి అవసరం • కేన్సర్ బారిన పడే అవకాశాల్ని తగ్గించే రక్తదానం
- తలసీమియా వ్యాధిగ్రస్తులకు చేయూత • ప్రతి 3 నెలలకు మగవారు, ప్రతి 4 నెలలకు మహిళలు రక్తదానం చెయ్యవచ్చు.
- ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా ప్రత్యేక కథనం. • (జూన్ 14 ప్రపంచ రక్త దాతల దినోత్సవం )

హైదరాబాద్, మేజర్‌న్యూస్ : ఒక మనిషి జీవితాన్ని కాపాడటమంటే మొత్తం మానవాళి నే కాపాడినట్లు అని మన పెద్దలు చెప్పారు. దీనికి ప్రత్యక్ష ఉదాహరణ మనం చేసే రక్తదానమే. అత్యవసర సమయాల్లో రక్తదానం చేసిన వారు సాక్షాత్తు భగవంతుడితో సమానం. ప్రమాదాలలో తీవ్ర గాయాలపాలైన వారికి అవసరమైన రక్తం ఎక్కించడం ద్వారా ప్రాణాలు నిలుస్తున్నాయి. కొన్ని రకాల వ్యాధుల బారిన పడిన వారికి తరుచూ రక్తం ఎక్కించాల్సి ఉంటుంది. అవసరమైన సమయంలో ఆరోగ్యవంతులు ఇచ్చే రక్తం విలువ వెలకట్టలేనిది. ఎవరైనా నిజాయితీగా రక్తదానం చేయాలి. ఎందుకంటే రక్తదానం చేసేవారిలో ఉన్న కొన్ని రకాల జబ్బులు వారికి తెలియకుండానే ఇతరులకు సంక్రమించే అవకాశం ఉంది. అనారోగ్యం తో బాధపడేవారు, ప్రమాదాలలో గాయపడిన వారికి రక్తం అవసరం ఉంటుంది. వారికి రక్తం ఇవ్వడానికి గతంలో అనేక భయాందోళనలు వ్యక్తమవగా రానురాను పరిస్థితిలో మార్పు వచ్చింది. యువత పెద్ద ఎత్తున స్వచ్ఛందంగా రక్తదానం చేసేందుకు ముందుకు వస్తున్నారు.




**ఎందుకు రక్త దానం చేయాలి..?** రక్తానికి మరొక ప్రత్యామ్నాయం లేదు. భారత దేశంలో ప్రతి 3 సెకండ్లకు ఒకరికి రక్త మార్పిడి అవసరం ఉంది. మనం ఒక్కసారి రక్తం ఇస్తే అది ముగ్గురికి ఉపయోగ పడుతుంది. ముగ్గురికి ఎలా ఉపయోగ పడుతుంది అని సందేహం వస్తుందా..? మనం దానం చేసిన రక్తాన్ని 3 రూపాల్లో విభజిస్తారు. రెడ్ సెల్స్, ప్లాస్మా మరియు ప్లేట్లెట్స్ ఈ మూడు రకాలని ముగ్గురికి వారి వారి అవసరాలను బట్టి అందిస్తారు.

**రక్తదానం వల్ల కలిగే లాభాలు:** 1. రక్తదానం చేసేవారికి తమ సాటి మనుషుల ప్రాణాలు కాపాడే అవకాశం దొరుకుతుంది

2. రక్తదానం చేసేవారిలో గుండెకు సంబందించిన రోగాలు వచ్చే అవకాశం తగ్గుతుంది. ఎందుకంటే తరచూ రక్తదానం చేయడం వల్ల శరీరంలో ఉత్పత్తి అయ్యే ఇనుము శాతం పూర్తి నియంత్రణలో ఉంటుంది. 3. రక్తదానం కేన్సర్ రోగం బారిన పడే అవకాశాల్ని తగ్గిస్తుంది. 4. రక్తదానం చేసేవారికి తమ శరీరానికి సంబందించిన అనేక రకాలైన రక్త పరీక్షలను పూర్తిగా ఉచితంగా చేసుకునే అవకాశం దొరుకుతుంది. దీనివల్ల రక్తదానం చేసేవారు తమను తాము ఆరోగ్యవంతునిగా ఉంచుకోవడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలు తీసుకునే అవకాశం దొరుకుతుంది. 5. రక్తదానం చేయడం వల్ల మన శరీరంలోని కేలరీలు ఖర్చు అవుతాయి. దింతో బరువు పెరిగే ప్రమాదం నుంచి మనం తప్పించుకోవచ్చు. రక్తదానం చేసే ప్రక్రియ... రక్తదానం చేస్తే ఎలాంటి వ్యాధులు సంభవించవు. రక్తదానం చేయడం ద్వారా నీరసం, అలసట ఉండవు. ప్రతి మానవుడి శరీరంలో 5 నుంచి 6 లీటర్ల రక్తం ఉంటుంది. ప్రతిసారి 250 మిల్లీ లీటర్ల రక్తం దానం చేయవచ్చు. శరీరంలో గల మొత్తం రక్తంలో నుంచి 8 శాతం రక్తమే దానం చేయబడుతుంది. ఈ రక్తాన్ని శరీరంలోని నిలువల నుంచి తిరిగి సమకూర్చుకుంటుంది. రక్తదానం చేయడానికి 5 నుంచి 7 నిముషాల సమయం పడుతుంది. రక్తం తీసుకునే సమయంలో ఎలాంటి నొప్పి ఉండదు. రక్తదానం చేసిన తర్వాత కనీసం 10 నిమిషాలపాటు విశ్రాంతి తీసుకొని, ఆ తర్వాత సాధారణ పనులు చేసుకోగలుగుతారు. రక్తదానం చేసిన తర్వాత 24 గంటల నుంచి 76 గంటల లోపు రక్త ప్రసరణ పూర్తిస్థాయికి చేరుకుంటుంది. ప్రతి సంవత్సరం మూడు నెలలకు ఒకసారి చొప్పున నాలుగుసార్లు రక్తదానం చేయవచ్చు. 18 నుంచి 60 ఏళ్ల మధ్య వయస్సున్న స్త్రీ, పురుషులందరూ రక్తదానం చేయవచ్చు. రక్తదానం చేయాలనుకునేవారి శరీరవు బరువు కనీసం 45 కిలోగ్రాములు ఉండాలి. రక్తదానం చేయాలనుకునే వారిలో (హెచ్.బి) కనీసం 12.5 గ్రాములు గా ఉండాలి. రక్తపోటు సాధారణ స్థితిలో అంటే 120/80 ఉండాలి. మన శరీరంలో దాదావు 5 వేల లీటర్ల రక్తం ఉంటుంది. రక్తదానం కేవలం 350 మిల్లీలీటర్ల రక్తమే తీసుకుంటారు. మూడు నెలలకు ఒకసారి నిస్సందేహంగా రక్తదానం చేయవచ్చు. 1930లో ఈ అంశంలో కార్లాండ్ నోబుల్ పురస్కారం కూడా లభించింది. డాక్టర్ కార్ల్ ల్యాండ్ స్టినేర్ పుట్టిన రోజు సందర్భంగా ప్రతి సంవత్సరం జూన్ 14వ తేదీన రక్తదాతల దినోత్సవంగా జరువుకుంటున్నారు. శరీరంలో రక్తం ఉండాల్సిన పరిమాణం కంటే తక్కువగా ఉన్నా ప్రమాదమే. భారతదేశ జనాభాలో ఒక శాతం వారికి రక్తం అవసరం ఉండగా, ప్రస్తుతానికి దేశంలో వివిధ సంస్థలు సేకరిస్తున్న రక్తం 0.8 శాతం మాత్రమే అందుబాటులో ఉంటుందని సమాచారం. విధివంచితులు, ప్రమాదాలలో గాయపడిన వారికి రక్తం అవసరం ఉంటుంది. వారికి రక్తం ఇవ్వడానికి గతంలో అనేక భయాందోళనలు వ్యక్తమవగా రానురాను పరిస్థితిలో మార్పు వచ్చింది. ఈ రోజుల్లో రక్త దానం చేస్తామని ముందుకొచ్చేవారి సంఖ్య తగ్గుతోంది. జనాభాలో నూరింట అయిదుగురు మాత్రమే రక్త దానం చేస్తామని ముందుకి వస్తున్నారు. ఇలా సరఫరా ఒక పక్క తగ్గిపోతూ ఉంటే మరొక పక్క నుండి వృాఎద్ధుల జనాభా పెరుగుతోంది. రక్త దానం పుచ్చుకునే వారిలో ఎక్కవ భాగం వయ్సు మళ్ళిన వారే.కనుక రక్తానికి ఎద్దడి రోజులు వస్తున్నాయి.

**సేకరించిన రక్తాన్ని ఏం చేస్తారు...** ఆసుపత్రుల లో, వివిధ శిబిరాల ద్వారా సేకరించిన రక్తం గడ్డ కట్టకుండా దానిలో యాంటికోయాగ్యూలెంట్ ద్రవాలను కలపబడతాయి. ఆ రక్తాన్ని ఇతరులకు ఎక్కించినవుడు దాని ద్వారా వ్యాధులు ఏవైనా సంక్రమించే ప్రమాదం ఉందేమో తెలుసుకోవడానికి అవసరమైన పరీక్షలను చేపట్టడం జరుగుతుంది. రక్తాన్ని 30 నుంచి 35 రోజులపాటు నిలువ చేసే అవకాశం ఉంటుంది. ఎర్ర రక్తకణాల ప్లేట్లెట్స్ ఇతర భాగాలుగా నిలువ చేస్తారు. సేకరించిన రక్తాన్ని ముందుగా తలసీమియా వ్యాధిగ్రస్తులకు ఎక్కించేందుకు ఉపయోగిస్తారు. తలసేమియా వ్యాధిగ్రస్తులకు 21 రోజులకు ఒకసారి రక్తం అవసరం ఉంటుంది.

సేకరించిన రక్తాన్ని 5 రోజుల్లోపు ఈ వ్యాధిగ్రస్తులకు ఎక్కించాల్సి ఉంటుంది. . ప్రతిరోజు పలు వైద్యశాలల్లో 20 నుంచి 35 మంది వరకు తలసేమియా వ్యాధిగ్రస్తులకు రక్త మార్పిడి జరుగుతుంది. సేకరించిన రక్తం జీవితకాలం 35 రోజులు, అంతలోపే తప్పనిసరిగా వాడుకోవాలి. సేకరించిన రక్తాన్ని బ్లడ్ స్టోరేజీ కేంద్రాలు, బ్లడ్బ్యాంకులలో భద్రపరచడం జరుగుతుంది. 20 రోజులు దాటిన తర్వాత ఈ రక్తాన్ని హైదరాబాద్లోని గాంధీ దవాఖాన, మెటర్నిటీ హాస్పిటల్కు పంపిస్తారు.


**రక్తంలో ఏముంటాయి? ..** రక్తంలో ఎర్ర రక్తకణాలు 40 నుంచి 45 శాతం వరకు ఉంటుండగా తెల్లరక్త కణాలు వ్యాధులు రాకుండా శరీరాన్ని రక్షిస్తుంటాయి. రక్తంలో ద్రవ రూపంగా ఉండేది ప్లాస్మా, ప్లాస్మా 55 నుంచి 65 శాతం వరకు రక్తంలో ఉంటుంది. దీనిలో 92 శాతం నీరు, 7 శాతం ప్రొటీల్లు, ఒక శాతం ఖనిజాలు ఉంటాయి. రక్తం నుంచి వేరుచేసిన తర్వాత దీన్ని ఘనీభవించి ఒక సంవత్సరకాలం పాటు నిలువ ఉంచవచ్చు. ప్లేట్లెట్స్కు ఏ రంగు ఉండదు. వీటి పరిమాణం తగ్గితే రక్తస్రవం ఆపడం కష్టమని చెప్పవచ్చు. రక్తంలో గడ్డకట్టించే స్వభావం క్రయోప్రెసిఫిటెడ్ ఉంటుంది. రక్తం గడ్డకట్టని వ్యాధి ఉన్న వారికి వీటిని ఎక్కిస్తారు.

**ఏ పరిస్థితులలో చేయకూడదు..?** గర్భవతిగా ఉన్న సమయంలోనే, పసిపిల్లలకు పాలిస్తున్న కాలంలో నూ రక్తదానం చేయవద్దు. పెద్దాపరేషన్ చేయించుకున్న ఆరునెలల వరకు, చిన్నచిన్న శస్త్ర చికిత్సలు అయితే మూడు నెలల వరకు రక్తదానం చేయవద్దు. పచ్చకామెర్లకు చికిత్స చేయించుకున్న తర్వాత ఒక సంవత్సరం కాలం లోవు రక్తదానం చేయకపోవడం మంచిది. లైంగిక వ్యాధులు/హెచ్ఐవీ వ్యాధులకు గురైనవారు రక్తదానం చేయకూడదు. రుతు సమయంలో స్త్రీ లు రక్తదానం చేయవద్దు.

మధుమేహ వ్యాధిగ్రస్తులు రక్తదానం చేయకపోడం మంచిది. స్టెరాయిడ్లు, హార్మోన్లకు సంబంధించిన ఔషధాలు వాడే సమయంలోనూ, మత్తు మందులు వాడేవారు, ఎక్కువ మంది స్త్రీ /పురుషులతో సంబంధాలు కలిగిన వారు రక్తదానం చేయవద్దు. తప్పనిసరి పరిస్థితుల్లో రక్తదానం చేయడం లేక ప్రలోభాలకు లోనై రక్తదానం చేయడం మంచి పద్ధతి కాదు. దానివలన ఒక్కోసారి సురక్షితమైన రక్తం లభించకపోవచ్చు. మనస్ఫూర్తిగా ఎటువంటి ప్రలోభాలకు లోనుకాకుండా, నిజాయితీగా పరోపకారార్థం చేసే రక్తదానమే స్వచ్ఛంద రక్తదానం.

**రక్తదాతలకు ప్రోత్సాహం ;** రక్తదానం పై అవగాహన కల్పిస్తూ, నిత్యం రక్తదానం చేసిన వారికీ ప్రభుత్వం తో పాటు పలు సేవ సంస్థలు అవార్డులు అందజేస్తున్నాయి. ఇలాంటి గుర్తింపు ద్వారా మరింతమంది రక్తదానం కి ఉత్సాహం చూపుతున్నారు.

సామాజిక మాధ్యమాల్లో ప్రచారంరక్త దానం పై నేడు సామాజిక మాధ్యమాల్లో విస్తుత ప్రచారం సాగుతుంది. అనేక మంది బ్లడ్ డోనార్స్ గ్రూప్స్ రూపొందించి అవసరమయ్యే వారికి సకాలం లో రక్తం అందించడానికి ఎన్నో గ్రూపులు సంస్థలు కృాఎషి చేస్తున్నాయి. ఎవ్వరి రక్తం కావాలో వాట్సాప్ లో సందేశం పంపితే క్షణాల్లో గ్రూప్స్ లోకి వెళ్లడం తో రక్తదాతలు రక్త అవసరమైన వారిని సంప్రదించి హాస్పిటల్స్కు,బ్లోడ్ బ్యాంక్స్ కు వెళ్లడం జరుగుతుంది. కొన్ని వేళా మంది ప్రాణాలు సామాజిక మాధ్యమాల ప్రచారం తో కాపాడటం జరిగిందింతే వీటి ప్రభావం ఎంతో అంచనా వేయగలం.



**59 పర్యాయాలు రక్తదానం చేసిన సామాజిక వేత్త వుట్టా రామకృాష్ణ రక్తదాత రామకృాఎష్ణ సేవలు అభినందనీయం ...** ఒక మనిషి జీవితాన్ని కాపాడటమంటే మొత్తం మానవాళి నే కాపాడినట్లు అని మన పెద్దలు చెప్పారు. దీనికి ప్రత్యక్ష ఉదాహరణ మనం చేసే రక్తదానమే. అత్యవసర సమయాల్లో రక్తదానం చేసిన వారు సాక్షాత్తు భగవంతుడితో సమానం. ప్రమాదా లలో తీవ్ర గాయాలపాలైన వారికి అవసరమైన రక్తం ఎక్కించడం ద్వారా ప్రాణాలు నిలుస్తున్నాయి. కొన్ని రకాల వ్యాధుల బారిన పడిన వారికి తరుచూ రక్తం ఎక్కించాల్సి ఉంటుంది. అవసరమైన సమయం లో ఆరోగ్యవంతులు ఇచ్చే రక్తం విలువ వెలకట్టలేనిది. ఎవరైనా నిజాయితీగా రక్తదానం చేయాలి. ఎందుకంటే రక్తదానం చేసేవారిలో ఉన్న కొన్ని రకాల జబ్బులు వారికి తెలియకుండానే ఇతరులకు సంక్రమించే అవకాశం ఉంది. అనారోగ్యం తో బాధపడేవారు, ప్రమాదాలలో గాయపడిన వారికి రక్తం అవసరం ఉంటుంది. వారికి రక్తం ఇవ్వడానికి గతంలో అనేక భయాందోళనలు వ్యక్తమవగా రానురాను పరిస్థితిలో మార్పు వచ్చింది. యువత పెద్ద ఎత్తున స్వచ్ఛందంగా రక్తదానం చేసేందుకు ముందుకు వస్తున్నారు. ఈ కోవలోకే వస్తారు సీడప్ లో పనిచేస్తున్న సామాజిక కార్యకర్త వుట్టా రామకృాఎష్ణ. ప్రపంచ రక్తదాతల వారోత్సవాలు పురస్కరించుకొని రక్తదాత వుట్టా రామకృాఎష్ణ గురించి తెలుసుకోవాల్సిన అవసరం వుంది. అనకాపల్లి జిల్లా మాడుగుల కు చెందిన రామకృాఎష్ణ గత కొన్నేళ్లుగా ఉపాధి కల్పన వ్యవస్థాపన అభివృాఎద్ధి సంస్థ లో పని చేస్తూ తీరిక వేళల్లో తెలుగు రాష్ట్రాలలో రక్తదానం పై అవగాహన కల్పిస్తున్నారు. సామాజిక వేత్త వుట్టా రామకృాఎష్ణ ఇప్పటివరకు 59 సార్లు రక్తదానం చేయడం ద్వారా పలువురి మన్ననలను పొందుతూ, యువతకు ఆదర్శప్రాయమవుతున్నారు. రక్తాన్ని సేకరించడంతోపాటు తాను ముందుండి రక్తదానం చేయడం ద్వారా ఆదర్శంగా నిలుస్తున్నారు. రక్తదానం అంటే ఒక పిచ్చి అనుకోవాలి. రక్తదానం చెయ్యడమే కాకుండా ఎందరిచేతో రక్తదానం చేయించడం జరిగింది. రక్తదానం గత 26 ఏళ్లగా చేస్తున్నప్పటికీ ఉదోగారిత్యా హైదరాబాద్ వెళ్లిన తర్వాత 18 ఏళ్లగా చేస్తున్న రక్తదానం మాత్రం 59 సార్లు చేసినట్టుగా తెలుస్తుంది. రామకృాఎష్ణ ఎక్కువుగా యువత తో మొదటిసారిగా రక్తదానం చేయించడానికే ప్రోత్సహిస్తారు. తలసీమియా వ్యాధిగ్రస్తులకు ప్రత్యేక రక్తదాన శిబిరాలు ఏర్పాటు చెయ్యడం పరిపాటిగా పేర్కోవచ్చు. తెలుగు రాష్ట్రాల్లో రామకృాఎష్ణ ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాల్లో అప్పటి హోమ్ శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ రాజీవ్ త్రివేది, పలువురు ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు, సినీ ప్రముఖులు హాజరైన సందర్భలున్నాయి. రామకృాఎష్ణ సేవలకు అలహాబాద్ అప్పటి చీఫ్ జస్టిస్, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఇండియన్ రెడ్ క్రాస్ చైర్మన్ అంబటి లక్ష్మణ రావు మెచ్చుకొని రెడ్ క్రాస్ లో వివిధ బాధ్యతలు అప్పగించారు. తీరికి వేళల్లో యువతకు, కళాశాల విద్యార్థులకు రక్తదానం పై, సామాజిక భాధ్యతగాపై అవగాహనా కల్పిస్తూ మొదటి సారి రక్తదానం చేసేటట్టు ప్రోత్సాహం ఇచ్చేవారు. రక్తదానం కోసం సామాజిక మాధ్యమాల్లో అవగాహన కల్పిస్తూ దాతల సహకారం తో ఇప్పటికి సుమారు 1400 మందికి పైగా కొత్తవారిని ప్రోత్సహించి రక్తదానం చేయించడం జరిగింది. వాట్సాప్ గ్రూపులు ఏర్పాటు చేసి అత్యవసర పరిస్థితుల్లో హాస్పిటలలో చికిత్స పొందుతున్నవారికి ఏడాది కి సుమారు 400 నుండి 600 మందితో నేరుగా హాస్పిటల్ కు వెళ్లి రక్తం ఇప్పించడం జరుగుతుంది. రామకృాఎష్ణ పిలుపు కు దాతలు కూడా సకాలం లో రక్తాన్ని అందిస్తున్నారు. భారత దేశంలో ప్రతి 3 సెకండ్లకు ఒకరికి రక్త మార్పిడి అవసరమని, రక్తదానం ద్వారా కేన్సర్ బారిన పడే అవకాశాల్ని తగ్గించి నివారించవచ్చని వైద్యులు పేర్కొన్నట్టు రామకృాఎష్ణ తెలిపారు.ప్రతి 3 నెలలకు మగవారు, ప్రతి 4 నెలలకు మహిళలు రక్తదానం చెయ్యవచ్చని తెలిపారు. తాను ప్రతి మూడు నెలలకొకసారి రక్తదానం చేస్తానని, ప్రతి ఒక్కరు రక్తదానం చెయ్యడానికి ముందుకు రావాలని కోరారు. రక్తదానం పై అవగాహన కు ఇప్పటివరకు మూడు సార్లు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ గవర్నర్ల చేతులమీదుగా ఉత్తమ మోటివేటర్ గా, ఉత్తమ సేవ అవార్డు తో పాటు రెండు బంగారు పథకాలు, ఒక సిల్వర్ పతాకం రామకృాఎష్ణ అందుకున్నారు. రక్తదానం చేయడానికి ఆసక్తి ఉన్న వాళ్ళు ఎవ్వరైనా ఎప్పుడైనా తనని సంప్రదించవచ్చని ఇటీవల సామాజిక మాధ్యమాల ద్వారా తెలియజేసారు.

# సామాజిక సేవలో ముత్తూట్‌కు సాటి లేరు

● ఘనంగా ముత్తూట్ వివాహ సన్మానం - 2024 నిర్వహణ

● 9 మంది పేద యువతులకు వివాహ చెక్కులు, 13 మంది పేద విద్యార్థులకు ఆర్థిక సహాయం అందజేత

●ముఖ్యఅతిథిగా పాల్గొన్న టీఎస్ పోలీస్ అకాడమీ డిప్యూటీ డైరెక్టర్ శ్రీరామమూర్తి



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : ముత్తూట్ ఫైనాన్స్ యాజమాన్యం పేదలకు ఆర్థికంగా చేయూతనివ్వడం గొప్ప విషయమని , సామాజిక బాధ్యతలో భాగంగా కష్టాల్లో ఉన్నవారికి అండగా నిలుస్తున్న సంస్థ అభినందనీయమని తెలంగాణ పోలీస్ అకాడమీ డివ్యూటీ డైరెక్టర్ శ్రీరామమూర్తి కొనియాడారు. ఈ మేరకు మంగళవారం హిమాయత్ నగర్ లోని లిబర్టీ సర్కిల్లో ఉన్న ముత్తూట్ ఫైనాన్స్ కార్యాలయంలో ముత్తూట్ వివాహ సన్మానం – 2024 కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తొమ్మిది మంది పేద మహిళలకు వివాహ చెక్కులను, 13 మంది బీటెక్, ఎంబీబీఎస్ చేస్తున్న విద్యార్థులకు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అతిథుల సమక్షంలో జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభమైన సభా వేదికకు తెలంగాణ ,ఏపీ జోనల్ మేనేజర్ జితేంద్ర కుమార్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న పోలీస్ అకాడమీ డివ్యూటీ డైరెక్టర్ శ్రీరామమూర్తి తన చేతుల మీదుగా అర్హులందరికీ చెక్కులను అందజేశారు. అనంతరం మాట్లాడుతూ... ఫైనాన్స్ వ్యాపారంలో దేశంలోనే దిగ్గజ సంస్థగా కొనసాగుతున్న ముత్తూట్ ఫైనాన్స్ సామాజిక బాధ్యతను కూడా తన భుజాలకు ఎత్తుకోవడం అభినందనీయం అన్నారు. భవిష్యత్తులో మరిన్ని సామాజిక కార్యక్రమాలు నిర్వహించాలని ఆకాంక్షించారు. వారు చేస్తున్న సాయం చిన్నదైనా.. కష్టాల్లో ఉన్నవారికి కొండంత అండగా నిలుస్తుందని అన్నారు. సమాజంలోని ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతను నిర్వహించాలని కోరారు. సమాజాన్ని ప్రేమించిన నాడు సమాజ పుటల్లో ఆ వ్యక్తులు, సంస్థలు శాశ్వతంగా నిలిచిపోతాయని తెలిపారు. జీవితంలో కష్టాలు వచ్చినప్పుడు కుంగిపోవద్దని, ధైర్యంగా ఎదుర్కోవాలని హిత బోధ చేశారు. దేశంలో ఆకలి, ఆర్థిక బాధలు తప్ప అశాంతి లేదన్నారు. పేదరికంలో పుట్టిన అబ్దుల్ కలాం పేపర్ వేస్తూ చదువుకొని దేశానికి రాష్ట్రపతి అయిన విషయం నేటి



తరం మరువకూడదని గుర్తు చేశారు సి.ఎస్.ఆర్ మేనేజర్ లక్ష్మీనారాయణ కార్యక్రమానికి వ్యాఖ్యాతగా పనిచేస్తూ కార్యక్రమాన్ని సజావుగా నడిపించారు. ఈ కార్యక్రమంలో రీజనల్ హెడ్స్ కె.వి మురళి, సంపత్ కుమార్, విబిన్ మీనన్, అబ్రహం జాన్, జిజో అబ్రహం, శ్రీనివాస్, సురక్ష సేవా సమితి అధ్యక్షులు గోపి శంకర్, ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ అల్లూరి ప్రసన్నకుమార్, బిందు, ప్రవీణ్, మురళి, నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# టీటీడీ బ్రహ్మోత్సవాల ఏర్పాట్ల పరిశీలన



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను కార్పొరేటర్ దంపతులు గడ్డం మహాలక్ష్మి, సీనియర్ నాయకులు రామన్ గౌడ్ బుధవారం పరిశీలించారు. టీటీడీ ఆధ్వర్యంలో స్వామివారి భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా సౌకర్యాలు కల్పించాలని అధికారులకు సూచించారు. ట్రాఫిక్ కు అంతరాయం కలగ కుండా ఏర్పాట్లు చేయాలని , భక్తులకు ప్రత్యేక పార్కింగ్ సౌకర్యం కల్పించాలని ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణతో మాట్లాడారు. జలమండలి, జిహెచ్ఎంసి, సేవరేజ్ అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేసి పరిశుభ్రత, తాగునీరు, డ్రైనేజ్ లపట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఆదేశించారు. 24 గంటలు కరెంటు సౌకర్యం ఉండాలని విద్యుత్ అధికారులతో చర్చించారు. ఆలయ ఈవో తో కలిసి అన్నదాన సత్రాన్ని పరిశీలించారు. తిరుపతి తర్వాత అత్యంత వైభవంగా బ్రహ్మోత్సవాలు జరిగే హిమాయత్ నగర్ ను సుందరంగా తీర్చిదిద్దాలని చెప్పారు. అత్యవసర సేవల కోసం డి ఆర్ ఎఫ్ , ఫైర్ సేవలను అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. ఆరు రోజులు జరిగే బ్రహ్మోత్సవాలను భక్తులు కన్నుల పండుగగా వీక్షించేలాగా ఆలయాన్ని తీర్చిదిద్దాలని తెలిపారు. నగర వ్యాప్తంగా స్వామి వారి భక్తులు రానున్న నేపథ్యంలో ఏర్పాట్ల విషయంలో అశ్రద్ధ చూపద్దని అన్నారు. ఆలయ పురవీధులన్నింటిని తిరిగి అణువణువు పరిశీలించారు. క్యూలైన్లు పెంచాలని ఆదేశించారు. భక్తులకు చాలినన్ని ప్రసాదాలు అందుబాటులో ఉంచాలని చెప్పారు. ప్రతిభక్తునిలో పరమాత్ముని చూసుకోవాలని ఆలయ సిబ్బందికి సూచించారు. ఈ బ్రహ్మోత్సవాలను కనివిని ఎరగని రీతిలో కన్నుల పండుగగా జరిపించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహేష్ ,కే నాయుడు, జాకీ, జగదీష్ ,అభిషేక్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరానగర్‌లో పాత భవనంపై అనుమతులు లేని నిర్మాణం



సీతాఫలమండి, మేజర్ న్యూస్: సీతాఫలమండి డివిజన్ పరిధిలో ఎక్కడ చూసినా పరిమితులను మించి అక్రమ నిర్మాణాలు. ఇందిరానగర్, టౌన్ ప్లానింగ్ అధికారుల కళ్లుగప్పి రోడ్ నెం. 1లో పాత నిర్మాణంపై ఎటువంటి అనుమతులు లేకుండా ఇష్టానుసారంగా రెండు అంతస్తుల నిర్మాణం కొనసాగిస్తున్నారు. సంబంధిత అధికారులు వెంటనే ఈ నిర్మాణంపై తగు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.



కాప్రా,మేజర్ న్యూస్. మాజీ మంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ సోదరుడు, మోండా మార్కెట్ వ్యాపారుల సంఘం అధ్యక్షులు తలసాని శంకర్ యాదవ్ ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి నాయకులు నీలం రెడ్డి లు సందర్శించి నివాళులర్పించారు .అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి మనోధైర్యాన్ని ప్రసాదించాలని, వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు .

## మిసెస్ వరల్డ్ ప్రైడ్‌ను గెలుచుకున్న నితాన్య



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : మిసెస్ వరల్డ్ ఇంటర్నేషనల్ 2024 – సీజన్ 2 అందాల పోటీలు లీలా యాంబియన్స్ గుర్గావ్ లో అంగరంగ వైభవంగా జరిగాయి.హైదరాబాద్ కు చెందిన నిత్యాన్య టీఏం మిసెస్ వరల్డ్ ఇంటర్నేషనల్ 2024, సీజన్ 2లో మిసెస్ వరల్డ్ ప్రైడ్ అనే ప్రతిష్టాత్మక బిరుదును గెల్చుకుంది. ఈ ఘనత నితాన్య అసాధారణ పయనమైన మనో ధైర్యం, సంకల్పం విజయానికి నిదర్శనం.మిసెస్ వరల్డ్ ఇంటర్నేషనల్ 2024 సీజన్ 2 గ్రాండ్ ఫినాలే ఉత్కంఠభరితమైన ఈవెంట్డీ . దీనికి ఫ్యాషన్, వినోద రంగాలకు చెందిన ప్రముఖులు హాజరయ్యారు. గ్లామర్ గుర్గావ్, బర్ఖా నాంగియా, మిస్టర్ అభిషేక్ నంజియా దార్శనిక వ్యవస్థాపకులు, డైరెక్టర్లు నిర్వహించిన ఈ ఈవెంట్ ప్రపంచవ్యాప్తంగా వివాహిత స్త్రీల అందం, తెలివితేటలు ధైర్యాన్ని హైలైట్ చేస్తూ వారి విభిన్న విజయాలను అందుకుంది. నితాన్య నితి బ్రాండ్ కు వ్యవస్థాపకురాలుగా కొనసాగుతున్నారు.



కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు కేంద్ర హోం సహాయ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన బండి సంజయ్ నివాసంలో వంచ మధుసూదన్ రెడ్డి, పట్లోళ్ళ సాయినాథ్ రెడ్డి లు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఉచిత వైద్య శిబిరాన్ని పేద ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి : చున్ను పాషా



కూకట్ పల్లి మేజర్ న్యూస్, నిరుపేద ప్రజలు ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని మూసాపేట్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు చున్ను పాషా అన్నారు. మూసాపేట వడ్డెర బస్తీలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ మూసాపేట డివిజన్ మాజీ అధ్యక్షుడు చున్ను పాషా ఆధ్వర్యంలో నిర్వహించిన వైద్య శిబిరం లో సుమారు 300 మంది ఉచితంగా షుగర్, థైరాయిడ్ , సాధారణ చికిత్సలు నిర్వహించుకున్నారు. అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూసా పేట పరిసర ప్రాంతాలలో ప్రతి వారానికి ఒక్కసారి వైద్య శిబిరం నిర్వహిస్తామని అన్నారు. ఇప్పటి వరకు 7 ప్రాంతాల్లో ఉచిత వైద్య శిబిరం నిర్వహించామని తెలిపారు. అదేవిధంగా ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది అని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మహ్మద్ ముస్సి , డాక్టర్ రజిత, ప్రవీణ్, శ్రీకాంత్ , రాకేష్ , సాయి, కాంగ్రెస్ నాయకులు మల్లేష్ యాదవ్, పాండు ముదిరాజ్, ప్రవీణ్, టింకు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసిన లక్ష్మి ప్రైడ్ నూతన కార్యవర్గం



కాప్రా, మేజర్ న్యూస్. ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ని తన నివాసంలో చక్రి పురం లక్ష్మి ప్రైడ్ నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యుల మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కాలనీ అభివృాఎద్ధి కి సహకరించాలని ఎమ్మెల్యే ని కోరగా వెంటనే ఆయన సానుకూలంగా స్పందించి తన దృాఎష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి కృాఎషి చేస్తానని హామీ ఇచ్చారు . కాలనీ అభివృా ఎద్ధికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని చెప్పారు.ఈ కార్యక్రమంలో అద్యకుడు సుధాకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి జంగ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ ఉపేందర్ గౌడ్, నర్సింహా రెడ్డి వీరేశం ముత్యాలు, వైకుంతం, విజయ్ కుమార్ శ్రీనివాస్ రెడ్డి వెంకట్ రెడ్డి చిన్న రెడ్డి తదితరులు పాల్గొన్నారు.